


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 | సంచిక : 126 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 9 జనవరి 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## నో పర్మిషన్.. కేటీఆర్ తో కలిసి లాయర్ కూర్చోవద్దు

### కేటీఆర్ ఏసీబీ విచారణ... వీడియో, ఆడియో రికార్డింగ్ కు అనుమతించని హైకోర్టు

- విచారణ గదిలో కేటీఆర్ తో పాటు లాయర్ కూర్చోవడానికి వీల్లేదు: తెలంగాణ హైకోర్ట్
- విచారణకు లాయర్ ను అనుమతించాలని కేటీఆర్ పిటిషన్
- విచారణ గదిలోకి లాయర్ ను అనుమతించబోమన్న హైకోర్టు
- కేటీఆర్ కు దూరంగా లాయర్ ఉండేందుకు అనుమతిస్తామని వెల్లడి
- ఏసీబీ కార్యాలయంలోని లైబ్రరీలో లాయర్ కూర్చోవాలని సూచన
- ఏమైనా అనుమానాలుంటే మళ్లీ పిటిషన్ వేయాలన్న హైకోర్టు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫార్ములా ఈ కేసులో మరో మారు హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్ కు నిరాశే మిగిలింది. విచారణలో తనతో పాటు కూర్చొనేందుకు అడ్వకేట్ ను అనుమతివ్వాలని కోరుతూ ఆయన ఇవాళ హైకోర్టులో లంచ్ మోహన్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం కీలక ఆదేశాలు ఇచ్చింది. విచారణ సమయంలో కేటీఆర్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మాత్రమే గదిలో ఉండాలని సూచించారు.

కేటీఆర్ కోరిక మేరకు న్యాయవాది రాంచందర్ రావు ఇంటరాగేషన్ ను చూడొచ్చని, వినేందుకు వీల్లేదని చెప్పింది. లైబ్రరీ గదిలో కూర్చొని కిటికీలోంచి వీక్షించవచ్చని తెలిపింది. ఆ సమయంలో న్యాయవాది రాంచందర్ రావు కనిపించకుంటే మళ్లీ హైకోర్టుకు రావచ్చని సూచించింది. ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ సందర్భంగా అడ్వకేట్లను అనుమతించాలని కేటీఆర్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. అయితే విచారణను దూరం నుండి గమనించ వచ్చునని చెప్పిన హైకోర్టు.. అందుకోసం ముగ్గురు అడ్వకేట్ల పేర్లను ఇవ్వాల్సిందిగా సూచించింది. ముగ్గురు అడ్వకేట్లలో అడ్వకేట్ రామచందర్ ఏసీబీ ఆఫీస్ లోకి వెళ్ళాలని పేర్కొంది. విచారణను దూరం నుండి గమనించవచ్చునని స్పష్టం చేసింది హైకోర్టు. ఫార్ములా ఈ-కార్ కేసుకు సంబంధించి ఏసీబీ విచారణకు తనతో పాటు లాయర్ ను తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ హైకోర్టు అనుమతించింది. అయితే, కేటీఆర్ విచారణను వీడియో, ఆడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోరగా... దీనికి హైకోర్టు నిరాకరించింది. లాయర్ తో కలిసి రేపు ఏపీబీ విచారణకు వెళ్లాలని కేటీఆర్ కు సూచించింది. ఆ తర్వాత ఏమైనా అనుమానాలు ఉంటే మళ్లీ హైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. తనతో పాటు లాయర్ ను తీసుకెళ్లేందుకు అనుమతించాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, హైకోర్టు కొన్ని షరతులు విధించింది.

విచారణ గదిలో కేటీఆర్, విచారణ అధికారులు మాత్రమే ఉంటారని... వారితో పాటు లాయర్ కూర్చోవడానికి కుదరదని హైకోర్టు స్పష్టం చేసింది. ఏసీబీ కార్యాలయంలోని లైబ్రరీ గదిలో లాయర్ కూర్చోవచ్చని తెలిపింది. లైబ్రరీలో కూర్చుంటే కేటీఆర్ విచారణ కనిపిస్తుందని హైకోర్టుకు అడిషనల్ అడ్వొకేట్ జనరల్ తెలిపారు. దీంతో, లైబ్రరీలో లాయర్ కూర్చోవాలని హైకోర్టు సూచించింది.

## తిరుపతిలో తొక్కిసలాట.. నలుగురు భక్తులు మృతి.. పలువురికి తీవ్ర గాయాలు..!

- తిరుమలలో ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు
- ఈ రోజు నుంచి టోకెన్ల జారీ
- తిరుపతిలోని టోకెన్ జారీ కేంద్రాల వద్దకు పోటెత్తిన భక్తులు
- తిరుపతిలోని మూడు కేంద్రాల వద్ద భారీ తోపులాట
- మృతుల్లో ముగ్గురు మహిళలు



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీలో తీవ్ర విషాదం నెలకొంది. వైకుంఠ సర్వ దర్శనం టికెట్ల కోసం బుధవారం (జనవరి 8) భక్తులు పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో నలుగురు భక్తులు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నట్లు సమాచారం. ఇందులో ఒకరిని ఒకరిని తమిళనాడు సేలంకి చెందిన మహిళగా గుర్తించారు పోలీసులు. విష్ణునివాసం వద్ద టోకెన్ల జారీ కేంద్రంలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు మృతి చెందినట్లు తెలుస్తోంది. అలిపిరి, శ్రీనివాసం, సత్యనారాయణపురం, పద్మావతిపురం పార్క్ ప్రాంతాల్లో క్యూలైన్ల దగ్గర కూడా తొక్కిసలాట జరిగినట్లు తెలిసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు భక్తులను అదుపు చేశారు. తొక్కిసలాటలో గాయపడ్డ భక్తులను చికిత్స నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని 2025 జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు మొత్తం 10 రోజుల పాటు

వివరాలు 2లో..

## తెలంగాణకు ఆ కంపెనీ ఏడు రకాల బీర్ల సరఫరా నిలిపివేత



- ఐదేళ్లుగా బీర్ల ధరలు పెంచకపోవడంతో నష్టాలు వస్తున్నాయన్న కంపెనీ
- తెలంగాణ ఎక్సైజ్ కమిషనర్‌ను కలిసిన యూబీఎల్ ప్రతినిధులు
- తక్షణమే 'నిలిపివేత' నిర్ణయం అమల్లోకి వస్తుందని లేఖ అందజేత

వివరాలు 2లో..

## ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన




- వచ్చే మే 1లోగా కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని వెల్లడి
- మార్చి 31లోగా ఖాళీల వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడి
- ఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామన్న టీజీపీఎస్సీ

వివరాలు 2లో..

## అక్రమ కేసులు పెట్టి కేటీఆర్‌ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు

- రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో కోతలు, ఎగవేతలు... కాదంటే కేసులు అని విమర్శ
- సమస్యలపై దృష్టి మళ్లించేందుకే అక్రమ కేసులు పెట్టారని మండిపాటు
- ఏడాది పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్న హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:** కేటీఆర్ మీద అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయ త్నం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఏడాది

వివరాలు 2లో..

## మెప్పు కోసం రేవంత్ రెడ్డి చిల్లర పనులను ప్రోత్సహిస్తున్నారు



- బీజేపీ కార్యాలయంపై దాడి ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్న ఈటల
- సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- తెలంగాణలోని ప్రతి గడపలో సీఎంను దూషించే పరిస్థితి నెలకొందన్న ఎంపీ

వివరాలు 2లో..

## ఈ నెలాఖరు నుంచి ప్రజల్లోనే... జగన్ కీలక నిర్ణయం

- నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో జగన్ సమావేశం
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శలు
- చంద్రబాబు దుర్మార్గపు పాలనలో మనం ప్రజలకు అండగా ఉండాలని పిలుపు
- జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తానని వెల్లడి

వివరాలు 2లో..



## రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం...

- మార్చి నెలలో దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్న స్కీమ్
- రోడ్డు ప్రమాదం జరిగిన ఏడు రోజుల వరకు వైద్యం
- వెల్లడించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందేలా చూడడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం త్వరలోనే కొత్త పథకాన్ని అందుబాటు లోకి తీసుకురాబోతోంది. ఈ పథకం కింద రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యాన్ని పొందవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఈ పథకం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగిన 7 రోజుల దాకా రూ. 1.5 లక్షల వరకు వైద్యాన్ని పొందే

వివరాలు 2లో..

## కాంగ్రెస్ పాలనలో మహిళలు రూపాయి లబ్ధి పొందలేదు

- ఏఐసీసీ ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వ్యక్తులతో నిండిపోయిందని విమర్శ
- కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదు... వ్యవస్థీకృత క్రూరత్వమని ఆగ్రహం
- ఏడాది పాలనలో మహిళలపై నేరాలు పెరిగాయన్న సంజయ్



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ మహిళలు ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదని, పైగా సాధికారతకు బదులు వారిపై దాడులు చేశారని, ఇళ్లను పడగొట్టారని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏఐసీసీ ఫేక్ న్యూస్ ను వ్యాపింపజేసే వ్యక్తులతో నిండిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదని... మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వమని మండిపడ్డారు. తెలంగాణలో ఏడాది

వివరాలు 2లో..

## ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి.. కానీ జడ్జిల జీతాలకు ఉండవా?



- రాష్ట్ర ప్రభుత్వాలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం
- ఢిల్లీ ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న హామీలను ప్రస్తావించిన కోర్టు
- జడ్జిల జీతాలు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** న్యాయమూర్తుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తూ ఉచిత పథకాలకు మాత్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

వివరాలు 2లో..

## బీర్ల ధరలను 33 శాతం పెంచాలని యూబీ కోరుతోంది... అలా పెంచితే వారికి భారం

- మద్యం ధరలు పెంచితే భారం పడుతుందన్న మంత్రి
- పెంపుపై రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేశామని వెల్లడి
- నివేదిక వచ్చాక నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి
- బీర్ల ధరలు రాష్ట్రంలోనే తక్కువగా ఉన్నాయి... అలాగే ఉండేలా చూస్తామన్న మంత్రి



**హైదరాబాద్ పెన్ పవర్:** బీర్ల ధరలను 33.1 శాతం పెంచా లని యునైటెడ్ బ్రూవరీస్ (యూబీ) కోరుతోందని, ధరలు అంతలా పెంచి తే మద్యం కొనుగోలు చేసే వారిపై పెద్ద మొత్తంలో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# భయం కాదు జాగ్రత్త అవసరం

అదిగో పులి అంటే ఇదిగో తోక అంటూ సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహితంగా పోస్టులు పెట్టేవారి పుణ్యమాని హెచ్ఎంపివి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతోంది. నిజానికి అనేక ఆసియా దేశాలకు ఇది శీతాకాలం. ఇన్ఫ్లూయెంజా, మైక్రోప్లాస్మా, నిమోనియా వంటి వ్యాధులు ప్రబలి, జలుబు, దగ్గు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో జనం బాధపడటం సహజం. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలూ, పెద్దలూ త్వరితగతిన ఇలాంటి వ్యాధులకు లోనవుతూ ఉంటారు. కోవిడ్ వ్యాప్తి చెందిన తొలినాళ్లలో అవగాహన లేమివల్ల ప్రజలను అప్రమత్తం చేయడంలోనూ, సరైన నిరోధక చర్యలు చేపట్టడంలోనూ జరిగిన జాప్యం లక్షలాదిమంది ప్రాణాలను బలిగొనడానికి కారణమైంది. మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని తెలిస్తే, ఆందోళన చెందడం సహజం. అయితే, గత ఏడాదితో పోలిస్తే తమ దేశంలో హెచ్ఎంపివి కేసులు తగ్గాయంటూ చైనా గణాంకాలతోసహా పేర్కొంటూ ఉండగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఇప్పటి వరకూ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించకపోవడాన్ని బట్టి హెచ్ఎంపివి అంత ప్రమాదకరమైన వైరస్ కాదని తెలుస్తోంది. ఈ సూక్ష్మక్రిముల బారిన పడినవారు కోవిడ్ లాగానే శ్వాసకోశ వ్యాధులకు లోనవుతారని తేలినా, ఇప్పటివరకూ దీనికి వ్యాక్సీన్ కనిపెట్టకపోవడం వైద్య ఆరోగ్య శాఖ ఉదాసీన వైఖరికి ఉదాహరణ.కరోనా మహమ్మారి విలయతాండవం సృష్టించి ఐదేళ్లు గడిచినా, ఇప్పటికీ ఆ పేరు వింటే చాలు వెన్నులోంచి వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మహమ్మారి వైరస్ లక్షలాది మందిని కబళించింది. దీని బారినపడి బతికి బట్టకట్టినవారు ఉన్నా, దాని ప్రభావంతో ఇప్పటికీ పడరాని పాట్లు పడుతున్నారన్నది తోసిపుచ్చలేని నిజం. మళ్లీ అలాంటి వైరస్ ఒకటి వెలుగు చూసిందనీ, మానవాళిని తుదముట్టించేందుకు ముంచుకువస్తోందని తెలిస్తే ఎలా ఉంటుంది? ఇప్పుడా పరిస్థితి ప్రజానీకానికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. కరోనా వైరస్కు పుట్టినిల్లయిన చైనాలోనే హెచ్ఎంపివి అనే కొత్తరకం వైరస్ పుట్టి, విస్తృతంగా వ్యాప్తి చెందుతోందని, దీని బారినపడిన జనం వేల సంఖ్యలో ఆస్పత్రులలో చేరుతున్నారని సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా పోస్టవుతున్న వీడియోలను చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు.తాజాగా బెంగళూరులోను, అహ్మదాబాద్లోను వెలుగుచూసిందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఎనిమిది నెలలు, మూడు నెలలు వయసున్న ఇద్దరు పసికందులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, హెచ్ఎంపివి జాడలు బయటపడ్డాయని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇండియాలోనే కాకుండా, అనేక దేశాల్లో జనావళి ఈ వైరస్ గురించి చర్చించుకోవడం, ఆందోళన చెందడం కొన్ని రోజులుగా జరుగుతోంది. ఇటీవల చైనాలోనూ, తాజాగా బెంగళూరు, అహ్మదాబాద్ నగరాల్లోనూ వెలుగు చూసిందని చెబుతున్న హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్ఎంపివి) కోవిడ్ లా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని జాడలు 2001లోనే నెదర్లాండ్స్లో బయటపడ్డాయి. 2018లో ప్రపంచవ్యాప్తంగా ఆస్పత్రిపాలైన చిన్నారుల్లో మూడు నుంచి పది శాతం మంది హెచ్ఎంపివి బారిన పడినట్లు ఒక అధ్యయనంలో తేలింది. దీనిని బట్టి ఈ వైరస్ ప్రపంచానికి పాతదేనని స్పష్టమవుతోంది.చైనాలో హెచ్ఎంపివి కేసులు పెరుగుతున్నట్లుగా వస్తున్న వార్తలపై తక్షణమే స్పందించి, ప్రపంచ ఆరోగ్య సంస్థను వివరాలకోసం అడగడం భారత ప్రభుత్వం అప్రమత్తతను తెలియజేస్తోంది. దీనికి తోడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ రంగంలోకి దిగి, జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించి, హెచ్ఎంపివి వ్యాప్తి, నివారణపై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించింది. దేశవ్యాప్తంగా ఆరోగ్యశాఖాధికారులు పలు ప్రాంతాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బెంగళూరులో హెచ్ఎంపివి వైరస్ సోకిన ఇద్దరు పసికందుల్లో ఒకరు ఇప్పటికే ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ కాగా, మరొకరిలో వ్యాధి తగ్గుముఖం పట్టిందన్న విషయం గమనార్హం. పైగా ఈ ఇద్దరికీ విదేశాల నుంచి వచ్చినవారివల్ల ఈ వైరస్ సోకలేదన్న ఆరోగ్య శాఖ ప్రకటనను బట్టి, కోవిడ్ మాదిరిగా హెచ్ఎంపివి ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతైన వైరస్ కాదన్న సంగతి స్పష్టమవుతోంది.వ్యాధులవ్యాప్తి అంతగా లేనప్పటికీ గత కోవిడ్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెచ్ఎంపివి వ్యాప్తిని అరికట్టేందుకు చైనా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని అక్కడి అధికార మీడియా వెల్లడించడం ఊరట కలిగించే విషయం. ఏదిఏమైనా, హెచ్ఎంపివి వైరస్ జాడలు మన దేశంలోనూ బయటపడిన నేపథ్యంలో మరింత వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరం. వ్యాధి నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేసి, హెచ్ఎంపివి జాడ కనిపెట్టి, ఈ మహమ్మారిని మొగ్గలోనే తుంచేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి. ప్రజలు తమ వంతు బాధ్యతగా స్వీయ రక్షణ చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం.

# ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన

**హైదరాబాద్ పెన్ పవర్:**ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. వచ్చే మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేష న్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఇందుకోసం, మార్చి 31 లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్లో కసరత్తు చేస్తామని తెలిపింది.

కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి ఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్స్ ఫలితాలు విడుదలయ్యేలా చూస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని వెల్లడించారు. ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు.

**టీజీపీఎస్సీ గ్రూప్ 3 ప్రిలిమినరీ కీ విడుదల**

రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించింది. మూడు పేపర్లకు నిర్వహించిన ఈ పరీక్షలకు 5.36 లక్షల మంది హాజరయ్యారు.

### బీర్ల ధరలను 33 శాతం పెంచాలని యూబీ కోరుతోంది...

# అలా పెంచితే వారికి భారం

- మొదటి పేజీ తరువాయి

భారం పడుతుందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మద్యం ధరల పెంపుపై రిటైర్డ్ జడ్జితో కమిటీని ఏర్పాటు చేసి నివేదిక కోరినట్లు చెప్పారు. ఆ నివేదిక వచ్చాక ధరల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల వరకు అప్పులు చేసి వెళ్లిందని, వాటికి నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీని చెల్లిస్తున్నట్లు చెప్పారు. మరో రూ.40 వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, ఇందులో ఎక్సైజ్ డిపార్ట్మెంట్కు సంబంధించినవి రూ.2,500 కోట్లు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వీటిలో రూ.1,139 కోట్ల బకాయిలు చెల్లించామన్నారు. యూబీ బీర్లకు సంబంధించి రాష్ట్రంలో 14 లక్షల కేసుల స్టాక్ ఉందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో బీర్ల ధరలు తక్కువగా ఉన్నాయని, మన వద్ద ఎప్పుడూ ధరలు తక్కువే ఉండేలా చూస్తామన్నారు. కర్ణాటకలో బీరు రూ.190, ఆంధ్రప్రదేశ్లో రూ.180 ఉండగా, తమిళనాడు, తెలంగాణలలోనే రూ.150గా ఉందన్నారు. ధరలు పెంచాలన్న యూబీ ఒత్తిడికి తలొగ్గేది లేదన్నారు.

# తెలంగాణకు ఆ కంపెనీ ఏడు రకాల బీర్ల సరఫరా నిలిపివేత

**హైదరాబాద్ పెన్ పవర్:**యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్) తెలంగాణ రాష్ట్రానికి బీర్ల సరఫరాను నిలిపివేసింది. దాంతో ఏడు రకాల బీర్ల సరఫరా నిలిచిపోయింది. ఐదేళ్లుగా బీర్ల ధరలు పెంచకపోవ డంతో నష్టాలు వస్తున్నాయని, దీంతో నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది.యూబీఎల్ ప్రతినిధులు ఈరోజు తెలంగాణ ఎక్సైజ్ కమిషనర్ను కలిశారు. తెలంగాణకు అన్ని రకాల బీర్ల సరఫరాను నిలిపివేస్తున్నామని పేర్కొంటూ లేఖ అందించారు. ధరలు పెంచాలని పలుమార్లు కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని, దీంతో తమకు భారీగా నష్టాలు వస్తున్నాయని ఆ లేఖలో తెలిపింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది.

### తిరుపతిలో తొక్కిసలాట.. నలుగురు భక్తులు మృతి..

# పలువురికి తీవ్ర గాయాలు..!

- మొదటి పేజీ తరువాయి

వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ ఏర్పాట్లు పూర్తి చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తొలి మూడు రోజులు 10, 11, 12వ తేదీలకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శన టికెట్లు గురువారం (జనవరి 9) తెల్లవారుజామున 5 గంటల నుండి తిరుపతిలోని ప్రత్యేక కౌంటర్లో ఇస్తామని టీడీపీ తెలిపింది. దీంతో సర్వ దర్శన టికెట్ల కోసం భక్తులు బుధవారం (జనవరి 8) సాయంత్రం నుండే టికెట్ కౌంటర్ల వద్ద బారులు తీరారు. భక్తులు ఒకేసారి పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది.

టోకెన్ల జారీ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయకపోవడంతోనే తోపులాట జరిగినట్లు తెలుస్తోంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద ఏర్పాట్లు సరిగ్గా చేయలేదని భక్తులు టీటీడీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ కేసులు పెట్టి కేటీఆర్ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

పాలనలో కోతలు, ఎగవేతలు... కాదంటే కేసులు మాత్రమే ఉన్నాయని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే కేటీఆర్పై అక్రమ కేసు పెట్టి ఇరికించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

దృష్టి మళ్లింపు తప్ప ఏడాది కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారని విమర్శించారు. ఢిల్లీకి కమీషన్లు పంపించేందుకు డబ్బులు ఉన్నాయి కానీ ప్రజల పథకాల కోసం లేవా? అని నిలదీశారు. అవినీతి పాలనను ప్రశ్నించినందుకే కేటీఆర్పై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తే... వాటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోతలు పెట్టిందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన వాటిని కూడా ఎగవేస్తున్నారు. ప్రశ్నించే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి మించి రేవంత్ రెడ్డి సాధించిందేమీ లేదన్నారు. పథకాలు ఎగ్గొట్టినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని తాను అన్నందుకు తనపై మానకొండూరులో కేసు పెట్టారని మండిపడ్డారు. పోలీస్ స్టేషన్కు రమ్మని తనకు నోటీసుల మీద నోటీసులు వస్తున్నాయన్నారు.

# మెప్పు కోసం రేవంత్ రెడ్డి చిల్లర పనులను ప్రోత్సహిస్తున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మెప్పు కోసం రేవంత్ రెడ్డి చిల్లర పనులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు.

ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలోని ప్రతి గడపలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దూషించే పరిస్థితి ఉందన్నారు. అతి తక్కువ సమయంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్న ప్రభుత్వం ఇదే అన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు అప్పుడే నిరసనలు, ఆందోళనలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ శ్రేణులు కార్యాలయాలపై దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవానికి వర్చువల్గా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, ఆరాంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి మాత్రం స్వయంగా వెళ్లడంతో పాటు తన పక్కన ఒవైసీ సోదరులను పెట్టుకొని వెకిలి మాటలు మాట్లాడారని మండిపడ్డారు. గతంలో ప్రధాని మోదీపై, బీజేపీపై మాట్లాడిన బీఆర్ఎస్ ఏమైందో గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ వెకిలిచేష్టలకు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం...

- మొదటి పేజీ తరువాయి

అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. అన్ని రకాల రోడ్లపై మోటారు వాహనాల కారణంగా జరిగే ప్రమాదాలకు ఇది వర్తిస్తుందని గడ్కరీ వివరించారు.రోడ్డు ప్రమాదం తర్వాత బాధితులకు అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్' సమయంలో వైద్య సహాయాన్ని అందించడమే ఈ పథకం లక్ష్యమని గడ్కరీ తెలిపారు. నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్హెచ్ఏ) ఈ స్కీమ్ను అమలు చేస్తుందని తెలిపారు. పోలీసులు, హాస్పిటల్స్, ప్రభుత్వ వైద్య సంస్థల సహకారం తీసుకోనున్నట్టు గడ్కరీ వెల్లడించారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, ఈ-డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఈఏడీఆర్) అప్లికేషన్, ఎన్హెచ్ఏ ట్రాన్సాక్షన్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఈ మూడింటితో అనుసంధా నించిన ఐటీ ప్లాట్ఫామ్ ద్వారా ఈ పథకం కార్యకలాపాలు నిర్వహించనున్నట్టు వివరించారు.ఈ పథకం పైలట్ ప్రాజెక్టు 2024 మార్చి 14న చండీగఢ్లో ప్రారంభమైందని, ఆ తర్వాత ఆరు ఇతర రాష్ట్రాలకు విస్తరించామని గడ్కరీ వెల్లడించారు. దేశంలో ఏకంగా 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో మహిళలు రూపాయి లబ్ధి పొందలేదు

- మొదటి పేజీ తరువాయి

వినాశకరమైన కాంగ్రెస్ పాలనలో అత్యాచార కేసులు 28.94 శాతం, మహిళల హత్యలు 13 శాతం, కిడ్నాప్లు 26 శాతం పెరిగాయని మండిపడ్డారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ భద్రత ఇస్తామని వాగ్దానం చేసిందని, కానీ భద్రత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. మహిళల ప్రాథమిక గౌరవం కూడా దాడికి గురవుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలో 10 వేల మంది బహిరంగ ప్రదేశాల్లో వేధింపులకు గురయ్యారన్నారు. కాంగ్రెస్ అబద్ధాల, దోపిడీదారు, విధ్వంసకర పార్టీగా మారిందని ఆరోపించారు.

### ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి..

# కానీ జడ్జిల జీతాలకు ఉండవా?

- మొదటి పేజీ తరువాయి

"ఉచితాలకు డబ్బులు ఉంటాయి కానీ జడ్జిల జీతాల చెల్లింపునకు మాత్రం ఉండవా?" అని నిలదీసింది. దేశంలోని న్యాయమూర్తులకు చాలీచాలని జీతాలు, పదవీ విరమణ అనంతరం అందుతున్న అరకొర ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ అఖిల భారత న్యాయమూర్తుల సంఘం దాఖలు చేసిన పిటిషన్పై విచారణ సందర్భంగా జడ్జిలు బీఆర్ గవాయ్, ఏజీ మసీహ్లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.ఇటీవలి జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ప్రకటించిన 'లడ్కీ బెహన్' పథకం, ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ ప్రకటించిన 'మహిళా సమ్మాన్ యోజన', కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆర్థిక హామీలను ఈ సందర్భంగా ధర్మాసనం ప్రస్తావించింది. "జడ్జిలకు జీతాలు చెల్లించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా ఆర్థిక పరిమితులను సూచిస్తుంటాయి. అయితే, ఎన్నికల సమయంలో మాత్రం 'లడ్కీ బెహన్' వంటి ఉచితాలు ప్రకటిస్తుంటారు. ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేందుకు రాజకీయ పార్టీలు మహిళలకు రూ.2,100 లేదా రూ.2,500 చెల్లిస్తామంటూ ఆర్థిక వాగ్దానాలు చేయడం మనం చూశాం" అని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

### ఈ నెలాఖరు నుంచి ప్రజల్లోనే...

# జగన్ కీలక నిర్ణయం

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలో నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని, చంద్రబాబు దుర్మార్గపు పరిపాలన వల్ల మనం ప్రజలకు తోడుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

మన పాలనలో అన్నీ ఇంటివద్దనే డోర్ డెలివరీ చేశాం... కానీ ఇప్పుడు ప్రజలు టీడీపీ నాయకుల వద్దకు తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని జగన్ వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో మనమంతా ప్రజలకు అండగా నిలవాలని నేతలకు కర్తవ్యబోధ చేశారు.

తాను కూడా ప్రజల్లోకి వస్తానని జగన్ వెల్లడించారు. జనవరి నెలాఖరు నుంచి లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తానని ప్రకటించారు. ప్రతి వారంలో 3 రోజులు ఒక పార్లమెంటు స్థానంలో మకాం వేస్తానని, ప్రతి రోజు రెండు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో సమావేశమవుతానని వెల్లడించారు. బూత్ స్థాయి నుంచి ప్రతి కమిటీ బలోపేతం కావాలని, సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇవాళ మనం కేవలం చంద్రబాబుతోనే యుద్ధం చేయడంలేదు, కుళ్లిపోయిన మీడియాతోనూ యుద్ధం చేస్తున్నాం అని వ్యాఖ్యానించారు. అందుకే పార్టీలో ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా ప్రాధాన్యత గుర్తించాలని జగన్ స్పష్టం చేశారు.

# ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవు... ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం

**పెన్ పవర్ డెస్క్:**ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఏపీ ప్రభుత్వం సంస్కరణలను తీసుకొచ్చింది. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవని వెల్లడించింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపట్టినట్టు వెల్లడించారు. సైన్స్, ఆర్ట్స్, లాంగ్వేజెస్ సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామని కృతికా శుక్లా తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ఎన్సీఈఆర్టీ పుస్తకాలను పెడుతున్నామని... దీనివల్ల నీట్, జేఈఈ వంటి జాతీయ పోటీ పరీక్షలకు సులభతరం అవుతుందని చెప్పారు. సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామని అన్నారు.సంస్కరణల్లో భాగంగానే ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ పరీక్షలను తొలగించామని తెలిపారు. తొలి సంవత్సరం పరీక్షలను ఆయా కాలేజీలే అంతర్గతంగా నిర్వహిస్తాయని... ఇంటర్ సెకండియర్ పరీక్షలను మాత్రం ఇంటర్ బోర్డు నిర్వహిస్తుందని చెప్పారు. సంస్కరణలపై ఈ నెల 26 లోగా సలహాలు, సూచనలు పంపవచ్చని తెలిపారు.

# తమ్మినేని దారెటు...

**శ్రీకాకుళం, జనవరి 8, పెన్ పవర్:** ఏపీ రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు తమ్మినేని సీతారాం. ఇప్పటి వరకు 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తమ్మినేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కీలక శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం ఉంది. వైసీపీ సర్కార్‌లో శాసన సభాపతిగా కూడా పనిచేశారు. రాజకీయాల్లో తలపండిన నేతగా పేరు తెచ్చుకున్నారు తమ్మినేని.. అలాంటి సీనియర్ నేతను ఇప్పుడు సోషల్ మీడియా ముప్పుతిప్పలు పెడుతుందనే గాసిప్ మొదలైంది. ఎంత అనుభవం ఉన్నా కాలం కలిసి రాకుంటే. ఎవరైనా డీలా పడాల్సిందే. అలా వైసీపీ ఓటమి తర్వాత తమ్మినేని కూడా ఇబ్బందులుపడుతున్నారు. 2024 ఎన్నికల్లో తమ్మినేని సీతారాం ఓటమి తర్వాత సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆమదాలవలస నియోజకవర్గ బాధ్యతల నుంచి తప్పించి శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించింది హైకమాండ్. ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా చింతాడ రవికుమార్‌ని నియమించారు. ఇక అప్పటి నుంచి తమ్మినేనితో పాటు ఆయన వర్గం అసంతృప్తిగా ఉన్నారనే టాక్ లోకల్‌లో రీసౌండ్ చేస్తోంది. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు జరిగినా.. ఎక్కడా తమ్మినేని కనిపించడం లేదు. ఆమదాలవలస వైసీపీ పగ్గాలను తమ్మినేని వారసుడు వెంకట చిరంజీవి నాగ్‌కి అప్పగిస్తారని లోకల్‌లో తెగ ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో అధిష్టానం చిరంజీవినాగ్‌ను కాదని చింతాడ రవికుమార్‌కు బాధ్యతల్ని అప్పగిచారు. దీంతో అప్పటి నుంచి వైసీపీ అధిష్టానంపై తమ్మినేని కుటుంబం కాస్త గుర్రుగానే ఉందని గాసిప్ వినిపిస్తోంది. సోషల్ మీడియా వచ్చి దూరం అనే మాటను చెరిపేసింది. ప్రపంచాన్ని సింగిల్ విలేజ్‌గా మార్చేసింది. ఎక్కడా ఏ మూలనా ఏం జరిగినా ప్రపంచమంతా చాటి చెబుతుంది. ఈ సోషల్ మీడియా ఓడలను బండ్లను చేయగలదు. బడ్లను ఓడలను చేయగలదు. చాలా మంది సోషల్ మీడియాను బ్రహ్మాస్త్రంగా వాడుకొని పొలిటికల్ లీడర్లుగా ఎదిగిపోయారు. అయితే అప్పుడప్పుడు సోషల్ మీడియాలో నిజాన్ని అబద్ధం డామినేట్ చేస్తోంది. సత్యం డిలేట్ అయిపోయి అసత్యం ఫార్వర్డ్ అవుతుంది. ఇలా ఇప్పటి వరకు ఎంతోమంది నేతలు చిక్కుల్లో పడ్డారు. ఇది ఇలా సాగుతుంటే రెండు నెలలుగా వైసీపీ క్యాడర్‌కి సైతం తమ్మినేని టచ్‌లోకి రావడం లేదట. నిజం చెప్పాలంటే ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారా అనే అనుమానం లోకల్ కార్యకర్తలకు కూడా కలిగింది. ఇక్కడే తమ్మినేనికి అసలు చిక్కువచ్చి పడింది. సీతారాం పార్టీ మారబోతున్నారనే ప్రచారం



సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కొన్ని సోషల్ మీడియా సంస్థలు ఒక్క అడుగు ముందుకేసి.. తమ్మినేని జనసేన వైపు చూస్తున్నారని కొందరు.. లేదు లేదు బీజేపీ ఆఫీస్ బాట పడతారని ఇంకొందరి తమ్మినెయిల్ తగిలించి వీడియోలు వదిలేశారు. ఇక ఆ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. తమ్మినేని కూడా టచ్‌లో లేకపోవడంతో వైసీపీ క్యాడర్ కూడా ఇదే నిజమే అని ఫిక్స్ అయ్యారట. రెండు నెలల సుదీర్ఘ విరామం తర్వాత సిక్కోలు జిల్లాకు ఎంట్రీ ఇచ్చిన సీతారాం.. సోషల్ మీడియా ప్రచారం చూసి షాక్ ఐపోయారు. తానేంటి పార్టీ మారడం ఏంటని తల పట్టుకుంటున్నారట. ఇంతలో శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆమదాలవలసలో సీతారాం ఇంటికి వెళ్లడంతో ఏదో జరుగుతుందనే అనుమానం మరింత బలపడింది. తమ్మినేని పార్టీ మారబోతున్నారని.. ఆయన్ని బుజ్జగించేందుకే స్వయంగా బొత్స వచ్చారంటూ సిక్కోలు పొలిటికల్ సర్కిళ్లలో పుకార్లు షికార్లు చేశాయి. తాను పార్టీ మారడం లేదు మహా ప్రభో అంటూ తమ్మినేని క్లారిటీ ఇచ్చేశారు. తన కుమారుడి ఆపరేషన్ కోసం వేరే రాష్ట్రానికి వెళ్లాల్సిం వచ్చిందని

వివరణ ఇచ్చారు. అందుకే పార్టీ క్యాడర్‌కి టచ్‌లోకి రాలేదని చెప్పుకువచ్చారు. పీకపోయినా ఎవరైనా పవన్‌కల్యాణ్ వైపు వెళ్తారా అంటూ వివరణ కూడా ఇచ్చారట. ఇటు బొత్స సత్యనారాయణ కూడా తమ్మినేని కుమారుడి ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికే వచ్చానని చెప్పుకువచ్చారు. తమ్మినేని మనసులో ఏముందో గాని.. సోషల్ మీడియా మాత్రం ఆయనికి కంటిమీద కునుకులేకుండా చేసింది. వైసీపీ క్యాడర్‌నే నమ్మించేంతలా ప్రచారాన్ని ఊదర గొట్టింది. అయితే నిప్పు లేనిదే పొగ రాదనే ప్రచారం మళ్లీ మొదలైంది. మొత్తానికి ఈ ఎపిసోడ్‌లో సోషల్ మీడియా అంచనాలు తలకిందులవుతాయా. లేదంటే నిజమే అవుతాయా.? అన్నది కాలమే నిర్ణయించాలి.

# మారుతోన్న డెస్టినేషన్


**హైదరాబాద్, జనవరి 8, పెన్ పవర్:** హైదరాబాద్ లో నిర్మించిన అత్యాధునిక చర్లపల్లి రైల్వే టెర్మినల్ అందుబాటులోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఢిల్లీ నుంచి వర్చువల్ గా ఈ టెర్మనల్ ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ మీద ఉన్న ప్రయాణీకుల ఒత్తిడి తగ్గనుంది. పెరుగుతున్న ట్రాఫిక్ ను తగ్గించడంతో పాటు ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి అనుగుణంగా నగర శివార్లలో చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. రూ. 428 కోట్ల వ్యయంతో విమానాశ్రయాన్ని తలపించేలా ఈ రైల్వే టెర్మినల్ ను తీర్చిదిద్దారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైన నేపథ్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మీద సుమారు 50 వేల మంది ప్రయాణీకు భారం తగ్గనుంది. వారి ప్రయాణ ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం చర్లపల్లి నుంచి 12 జతల రైళ్లు నడుస్తున్నాయి. కొత్త టెర్మినల్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో మరో 13జతల రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. మొత్తం 50 రైళ్లు ఇక్కడి నుంచి రాకపోకలు కొనసాగించనున్నాయి. ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, వైజాగ్ కు వెళ్లే రైళ్లు ఇప్పుడు చర్లపల్లి నుంచి నపడనున్నారు. సికింద్రాబాద్ స్టేషన్ లో గణనీయంగా రద్దీ తగ్గే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం చర్లపల్లి నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి.

ఆ రైళ్లలో గోరఖ్ పూర్-సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్- హైదరాబాద్ ఎక్స్ ప్రెస్, షాలిమార్ ? హైదరాబాద్ ఈస్ట్ కోస్టు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నాయి. ఇప్పటి వరకు ఈ రైళ్లు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి రాకపోకలను కొనసాగించగా, ఇకపై చర్లపల్లి నుంచి ప్రయాణాలను కొనసాగించనున్నాయి. త్వరలోనే మరిన్ని రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. చర్లపల్లి రైల్వేస్టేషన్ లో మూడు రైళ్లకు హాల్టింగ్ అవకాశాన్ని కల్పించారు. సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయల్దేరే మూడు రైళ్లు చర్లపల్లిలో కాసేపు ఆగనున్నాయి. జనవరి 7 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ ఉదయం 8.20 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి 8.32కి చర్లపల్లికి చేరుకుని ఒక నిమిషం ఆగుతుంది. తిరుగు ప్రయాణంలో సిర్పూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ చర్లపల్లికి రాత్రి 7.02 గంటలకు చేరుకుంటుంది. ఇక గుంటూరు-సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ చర్లపల్లిలో మధ్యాహ్నం 12.41కి, సికింద్రాబాద్-గుంటూరు ఎక్స్ ప్రెస్ మధ్యాహ్నం 12.50కి చర్లపల్లిలో ఆగుతాయి. అటు సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ సాయంత్రం 3.47కి, సిర్పూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ ఉదయం 9.20కి చర్లపల్లిలో ఆగనున్నాయి. ఇక, సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని మరో 52 అదనపు రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. వీటిలో కొన్ని రైళ్లకు చర్లపల్లి స్టేషన్ లోనూ స్టాపింగ్ కల్పించారు. ఆయా ప్రాంతాలకు 18వ తేదీ వరకు ఈ ట్రైన్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.

# అడ్డగోలుగా ఆక్రమణలు..

## ఉందిగా జాగా...వేసేయ్ పాగా

**ఖమ్మం, జనవరి 8, పెన్ పవర్:** భద్రాద్రి జిల్లాలో రెవెన్యూ వ్యవస్థ గాడి తప్పింది. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల్లో ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్ భూములు, చెరువులు, నాలాలు, శిఖం భూముల ఆక్రమించుకుని విచ్చలవిడిగా నిర్మాణాలు జరుగుతున్నా రెవెన్యూశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడట్లేదు. జిల్లా కార్యాలయంలోనే అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వచ్చి పోతున్నారంటే ఇక మారుమూల మండలాల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు. దీంతో ప్రతి ప్రభుత్వ శాఖలోనూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు పేరుకుపోతున్నాయి. ఖాళీ జాగా కన్పిస్తే పాగా వేసేయ్ అన్నట్లు ఉంది జిల్లాలో పరిస్థితి. ప్రభుత్వ భూముల్లో ఆక్రమ వెంచర్లు, తప్పుడు సర్వే నంబర్లతో సీలింగ్ భూముల ఆక్రమణలు, చెరువులు నాలాలు, శిఖం భూముల పరిస్థితి దారుణంగా తయారైంది. జిల్లాలో పగలురాత్రీ తేడాలేకుండా వాగుల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. కోర్టు ఆదేశాలను సైతం అమలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వ శాఖలు పనిచేస్తున్నాయన్న విమర్శలు విన్పిస్తున్నాయి. వెంగళరావు కాలనీ సమీపంలో వందల ఎకరాల ఫారెస్టు భూమిని కేటీపీఎస్ ఉద్యోగులకు అక్రమ మార్గంలో పట్టాలు చేశారని సమాచారం. రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం పాల్వంచ పట్టణంలోని సర్వే నంబర్ 444లో మొత్తం విస్తీర్ణం 853.39 ఎకరాలుంటే, అందులో 387 .25 ఎకరాలు నిరుపేదలకు అసైన్ చేశారు. 16 ఎకరాలు ఆక్రమార్కుల చేతిలో ఉంది. సర్వేనం 817లో 2,361.37 ఎకరాల్లో 128 .07 ఎకరాలను నిరుపేదలకు పంపిణీచేశారు. 1,790 ఎకరాలు ఫారెస్టు భూమి, 85.14 ఎకరాలు ఆక్రమణలో ఉంది. సర్వే నం 999లోనూ 4,169.29 ఎకరాలకు 863.23 ఎకరాలను అసైన్ చేశారు. 1,153 ఎకరాలు ఫారెస్టు భూమి కాగా 327.38 ఎకరాలు ఆక్రణకు గురైనట్టు రెవెన్యూ



అధికారులే నివేదిక ఇవ్వడం గమనార్హం. తాజాగా 444 సర్వే నంబర్ భూమిలో ఎక్కడో శేఖరంబంజర్ వద్ద ఉన్న 431 సర్వే నంబర్ డాక్యుమెంట్స్ చూపి అధికారులను తప్పుదోవ పట్టిస్తూ సుమారు పదెకరాల ప్రభుత్వ భూమిలో ఓ భూబకాసురుడు ఏకంగా వెంచర్ వేస్తున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. హెచ్‌పీ గ్యాస్ గోదాం, ఆఫీస్‌కు భూమి అవసరం ఉందని గత నాలుగేళ్లుగా అర్జీలు పెడుతున్నా.. వారికి రెవెన్యూ అధికారులు భూమి చూపలేక పోతున్నారు. లొంగిపోయిన భూమి ఇవ్వాలన్నా, నిరుపేదలకు ఇంటిస్థలం కావాలన్నా, ప్రభుత్వ అవసరాలకు భూమి అవసరం ఉన్నా పాల్వంచ పట్టణంలో సెంటు భూమి లేదని అధికారులు చెప్తున్నారు. రియల్ ఎస్టేట్ కు, ఆక్రమ కట్టడాలకు మాత్రం భూమి ఎక్కడి నుంచి వస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్నా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ అధికారుల తీరుపై పలుమార్లు హెచ్చరికలు జారీచేసినా వారిలో ఎలాంటి మార్పు రాకపోవడం దారుణం. ఇకనైనా మంత్రి కల్పించుకొని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా వాసులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై అప్పటి కలెక్టర్ రజత్‌కుమార్ షైనీ ఉక్కుపాదం మోపారు. స్థానిక కేఎస్ఎం పెట్రోల్ బంకు నుంచి కలెక్టరేట్ వరకు రోడ్డుకు ఆనుకొని ఉన్న భూమి సర్వే నం 444/1 గా గుర్తించి ఎలాంటి నిర్మాణాలు చేయరాదని ఆదేశాలు జారీచేశారు. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో నిర్మాణలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటంలేదు. మరోవైపు నవభారత్ 444 సర్వే నంబర్‌లో సీలింగ్ భూముల్లో తప్పుడు సర్వే నంబర్లతో దొడ్డిదారిన వెంచర్ల వేసి స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నా పట్టించుకొనే నాథుడే లేదు. ఇవి కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో జరుగుతున్న అక్రమాలు. ఇక పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో పాల్వంచ మున్సిపాల్టీ నంబర్ చూపి తప్పుడు డాక్యుమెంట్స్‌తో ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా హెచ్ కన్వెన్షన్ నిర్మిచడమే కాకుండా ప్రభుత్వ భూమని ఆక్రమించి దర్జాగా

మెటల్ రోడ్డు నిర్మించినా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పాల్వంచ పట్టణ పరిధిలోని గుడిపాడు మోక్షవెంకటేశ్వరస్వామి భూములు ఆక్రమణకు గురైనట్టు అనుమానించి సర్వే చేయాలని ఎండోమెంట్ అధికారులు రెవెన్యూ శాఖను కోరి నెలలు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదు

## రైల్వే లైన్ కు అమరావతి రైతులు అడ్డు




**విజయవాడ, జనవరి 8, పెన్ పవర్:** అమరావతి రాజధాని నిర్మాణం పై ఫోకస్ పెట్టారు చంద్రబాబు . గత అనుభవాల దృష్ట్యా పనులు వీలైనంతవరకు వేగవంతంగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. అదే సమయంలో రోడ్డు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ముందుకు వస్తోంది. ఒకవైపు అమరావతి రాజధాని పనులతో పాటు సమాంతరంగా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నది చంద్రబాబు లక్ష్యం. ఈ విషయంలో కేంద్రం కూడా సానుకూలంగా ఉండడంతో పనులను పరుగులెత్తించాలని చంద్రబాబు భావిస్తున్నారు. కానీ దీనికి అమరావతి రైతులుఅడ్డుపడుతుండడం విశేషం. ఇన్ని రోజులు చంద్రబాబు కోసం పరితపించిన వారు ఇప్పుడు వ్యతిరేకిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా గుంటూరు, విజయవాడ నగరాలను అనుసంధానం చేస్తూ రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు ఈ లైను నిర్మించనున్నారు. నంబూరు జంక్షన్ గా చేయనున్నారు. తద్వారా అమరావతి రాజధాని నిర్మాణానికి రెండు నగరాలు అనుసంధానం కానున్నాయి. గుంటూరు వెళ్లే అవసరం లేకుండా చెన్నై తిరుపతి కూడా వెళ్ళిపోవచ్చు. ప్రస్తుతం ఈ రైల్వే లైన్ కు సంబంధించి సర్వే జరుగుతోంది. ఎన్టీఆర్ జిల్లాలో అధికారులు భూమిని సేకరించాల్సి ఉంది. దీనికి గాను నోటిఫికేషన్ జారీ చేశారు. స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అమరావతిని నిర్మించేందుకు 29 గ్రామాల పరిధిలో భూ సమీకరణ ఎలా జరిగిందో.. అలానే తమ భూములు తీసుకోవాలని ఇక్కడి రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా కంచి కర్ల మండలంలో భూసేకరణ జరుగుతోంది. అయితే ఈ లైన్ ఏర్పాట్లు భాగంగా భూములు కోల్పోతున్నవారు తమ కుటుంబంలో ఒకరికి రైల్వే ఉద్యోగం కావాలని కోరుతున్నారు. అలాగే గ్రామాల్లో రోడ్ల మరమ్మతులతో పాటు కొత్త రహదారులు వేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అధికారులకు షాక్ తగులుతోంది. ఒకవైపు వీలైనంత త్వరగా అమరావతి ప్రాజెక్టులను పూర్తి చేయాలని చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2029 నాటికి పూర్తిస్థాయిలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర పాలనతో పాటు సమాంతరంగా అమరావతి పై ఫోకస్ పెట్టారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అమరావతి రైతుల నుంచి కొత్త కోరికలు వస్తుండడంతో.. ప్రభుత్వానికి షాక్ తగిలినట్లు అవుతోంది. అయితే ఈ కొత్త రైల్వే లైన్ విషయంలో రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలపై ప్రభుత్వం ఎలా ముందుకెళ్తుందో చూడాలి.

## కనిష్టానికి వృద్ధిరేటు..

**ముంబై, జనవరి 8, పెన్ పవర్:** భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది.. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది.. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో ముందంజలోనే ఉంది.. ఈ క్రమంలో ఎఫ్ వై25లో భారతదేశ జీడీపీ వృద్ధి 4 సంవత్సరాల కనిష్ట స్థాయి 6.4%కి చేరుకోవచ్చని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. మొదటి ముందస్తు అంచనాల ప్రకారం.. మందగమనం, ఆర్థిక కార్యకలాపాల గురించి హైలైట్ చేస్తుంది.. భారత ఆర్థిక వ్యవస్థ నాలుగేళ్లలో అత్యంత నెమ్మదిగా వృద్ధి చెందగలదని సూచిస్తుంది. నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఔూా) విడుదల చేసిన మొదటి ముందస్తు అంచనాల ప్రకారం.. భారతదేశ ఉఆఖ వృద్ధి ఎఫ్ వై24లో 8.2% నుంచి ఎఫ్ వై25లో 6.4%కి తగ్గుతుందని అంచనా వేసింది..మొదటి ముందస్తు అంచనాల మందగమనం ఆర్థిక కార్యకలాపాల మరింత పతనాన్ని హైలైట్ చేస్తుంది.. ఆర్థిక వ్యవస్థ గత నాలుగు సంవత్సరాలతో పోలిస్తే అత్యంత నెమ్మదిగా వృద్ధి చెందగలదని సూచిస్తుంది.“ఎఫ్ వై 2023-24 కోసం జీడీపీ తాత్కాలిక అంచనా లో 8.2% వృద్ధి రేటుతో పోలిస్తే ఎఫ్ వై 2024-25లో వాస్తవ జీడీపీ 6.4% పెరుగుతుందని అంచనా వేసింది.. నామమాత్ర జీడీపీ 9.7% వృద్ధి రేటును సాధించింది. ఎఫ్ వై 2024-25 ఈజలో 9.6% వృద్ధి రేటు కంటే ఎక్కువ 2023-24” అని ఔూా డేటా పేర్కొంది. మార్చి 2025తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇటీవలి రిజర్వ్ బ్యాంక్ అంచనా 6.6% కంటే ఈ అంచనా తక్కువగా ఉంది.. ముందస్తు అంచనా, బడ్జెట్ లెక్కల్లో కీలక పాత్ర పోషిస్తుంది.. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన 5.4% జీడీపీ వృద్ధికి షాక్ ఇచ్చింది. ఈ ఆశ్చర్యకరమైన సంఖ్య ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దాని వృద్ధి అంచనాను మునుపటి 7.2% నుంచి.. 6.6%కి తగ్గిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటన విడుదల చేసింది..స్థిర ధరల వద్ద వాస్తవ జిడిపి ఎఫ్ వై24లో రూ.173.82 లక్షల కోట్ల నుంచి ఎఫ్‌వై25లో రూ.184.88 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా. ప్రస్తుత ధరల ప్రకారం నామమాత్రపు ఉఆఖ గత ఏడాది రూ.295.36 లక్షల కోట్లతో పోలిస్తే 9.7% వృద్ధి చెంది రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. రియల్ గ్రాస్ వాల్యూ యాడెడ్ (ఉ౮ం) 6.4% వద్ద పెరుగుతుందని అంచనా వేయగా.. ఇది ఎఫ్ వై 24లో 7.2% నుంచి క్షీణత ఉండవచ్చు..మందగమనం ఉన్నప్పటికీ, కీలక రంగాలు ఆశాజనకంగా ఉన్నాయి. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలు ఎఫ్ వై 24లో 1.4% నుంచి 3.8% పెరుగుతాయని అంచనా వేశారు.. నిర్మాణ రంగం 8.6%, ఆర్థిక, రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు 7.3% వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. గృహ వ్యయానికి కీలక సూచిక అయిన ప్రైవేట్ తుది వినియోగ వ్యయం (ఖఈఅఇ) ఎఫ్ వై 24లో 4.0%తో పోలిస్తే ఎఫ్ వై 25లో 7.3% పెరుగుతుందని అంచనా వేశారు. ఇంతలో, ప్రభుత్వ తుది వినియోగ వ్యయం (ఉఈఅఇ) గత ఆర్థిక సంవత్సరం 2.5% నుంచి 4.1% వృద్ధి రేటుతో పుంజుకోవచ్చని అంచనా వేశారు. వృద్ధి క్షీణించినప్పటికీ, కొన్ని రంగాలు స్థితిస్థాపకంగా ఉండే అవకాశం ఉందని ఈ అంచనాలు పేర్కొంటున్నాయి.. మొత్తం వృద్ధి మందగించినప్పటికీ ఆర్థిక కార్యకలాపాలు కొనసాగుతాయని ఈ డేటా చెబుతోంది.

## ఏపీకి ప్రత్యేక హోదా..విభజన హామీలపై మోడీతో ప్రకటన చేయించండి

**విజయవాడ: పెన్ పవర్:** చంద్రబాబు గారు..మీరు మోడీ కోసం ఎదురు చూస్తుంటే, ఆయన ఇచ్చిన వాగ్దానాల కోసం రాష్ట్రం ఎదురు చూస్తోందని ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. విభజన హామీలపై చేసిన మోసాలపై నిలదీసేందుకు ప్రజానీకం ఎదురు చూస్తోంది. తిరుపతి వేదికగా మీ సమక్షంలోనే రాష్ట్రానికి 10 ఏళ్లు ప్రత్యేక హోదా అన్నారు. 10 ఏళ్లు కాదు 15 ఏళ్లు కావాలని మీరు అడిగారు. మాటలు కోటలు దాటాయి తప్పిస్తే.. చేతలకు దిక్కులేదని అన్నారు. రాష్ట్రానికి సంజీవని లాంటి హోదా హామీని అందరు కలిసి ఆటకెక్కించారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిన పాపాన పోలేదు. ఢిల్లీని తలదన్నే రాజధాని కట్టలేదు. పారిశ్రామిక కారిడార్లు స్థాపన జరగలేదు. 10 ఏళ్లు దాటినా పోలవరం నుంచి చుక్క నీరు పారలేదు. కడప స్టీల్ కట్టలేదు. విశాఖ ఉక్కును రక్షించలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల్లో కనీసం లక్ష ఉద్యోగాలు కూడా రాష్ట్రానికి ఇచ్చింది లేదు. విశాఖకు వస్తున్న ప్రధాని మోడీ గారిని, ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. విశాఖ వేదికగా ప్రధానితో ప్రత్యేక హోదా ప్రకటన చేయించండి. విభజన హామీలపై క్లారిటీ ఇప్పించండి. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేదని మోడీతో పలికించండని అన్నారు.


## కళాశాల,పాఠశాలల లో విద్యార్థులకు

### రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించాలి

### -కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం, పెన్ పవర్ జనవరి 8:** పాలేరు నియోజకవర్గం,ఖమ్మం రూరల్ మండల కేంద్రం లో కళాశాలలు,పాఠశాలలో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరిన భూక్యా సురేష్ నాయక్.ట్రాఫిక్ నిబంధనలు మరియు నియమాలను విద్యార్థిని విద్యార్థులకు బోధించాలి అని కోరారు.భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ జీబ్రా క్రాసింగ్ వద్ద నే రోడ్డు దాటాలని,బస్సు ఆగినప్పుడు మాత్రమే ఎక్కడం దిగడం చేయాలని విద్యార్థులకు వివరించాలి అని ఉపాధ్యాయులను కోరుతున్నామని అన్నారు.తగిన వయస్సు లేకుండా,లైసెన్సు లేకుండా,చరవాని లో మాట్లాడుతూ,మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు బోధించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.


# పెన్ పవర్ ఖమ్మం


## అక్రమ కేసులకు, అరెస్టులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడరు

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్







**ఖమ్మం, పెన్ పవర్ జనవరి 8:** పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తలసేమియా వ్యాధి బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఖమ్మం జిల్లాలోని మండల నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేయాలనే ఆలచన మంచిదని,ఆ ఆలోచన చేసి శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేశారు.మనసున్న మారాజు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు.
జైళ్ళకు కానీ కేసులకు భయపడే పార్టీ కాదని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కేసులకు, లాఠీలకు,తూటాలకు భయపడి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, ఉద్యమంతోనే తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చామని, తెలంగాణ తీసుకొచ్చిన పార్టీగా బీఆర్ఎస్ పార్టీ ఉందన్నారు.రాబోవు రోజులలో కందాల ఉపేందర్ రెడ్డి ని మరలా శాసనసభ్యులు గా ప్రజలు ఆశీర్వదిస్తారని వారు పేర్కొంటూ,జిల్లా పార్టీ తరపున కందాల ఉపేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,ఉన్నం బ్రహ్మయ్య, భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య,మాజీ జెడ్పిటిసి వర ప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, నాయకులు ఆసిఫ్ పాషా,మరికంటి రేణు బాబు,జానకి రాములు,సంజీవరెడ్డి, కృష్ణారావు,లక్ష్మణ్, బాలు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## 11 నుంచి స్కూళ్లు, కాలేజీలకు సంక్రాంతి సెలవులు




**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు ఈనెల 11 నుంచి సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. అకడమిక్ క్యాలెండర్‌లో ఈనెల 13 నుంచి 17 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది:అయితే ఈనెల 11న రెండో శనివారం, 12న ఆదివారం కావడంతో అదనంగా రెండు రోజులు సెలవులొచ్చాయి. దీంతో ఈనెల 11 నుంచి 17 వరకు ఏడురోజులపాటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది:ఈనెల 11 నుంచి 16 వరకు ఆరురోజులపాటు జూనియర్ కాలేజీలకు సంక్రాంతి సెవలుంటాయి. ఈనెల 18న పాఠశాలలు, 17న జూనియర్ కాలేజీల్లో తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి.

# ప్రభుత్వాసుపత్రుల్లో "అద్భుత" వైద్య సేవలందించాలి.!

- మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలి
- సేవల్లో కార్పొరేట్ వైద్యాన్ని తలదన్నేలా ఉండాలి
- మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ సంకల్పం
- అన్ని ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు
- అత్యాధునిక వైద్య పరికరాల కల్పన
- ఖమ్మం ఆసుపత్రిని 575 పడకలుగా పెంచాలి
- జిల్లాకు నూతన 108,104 వాహనాలు, అంబులెన్స్ లు
- ప్రభుత్వాసుపత్రులు ఏరియా ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెంపు
- సకాలంలో వైద్య సేవలు అందించాలి
- వైద్యులు సమయపాలన పాటించాలి
- సంక్రాంతి తర్వాత మెడికల్ కళాశాలకు శంకుస్థాపన
- ప్రణాళికాబద్ధంగా మెడికల్ కళాశాల నిర్మాణం
- ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తాం
- " ఖమ్మం సమీక్ష సమావేశంలో మంత్రి "తుమ్మల"
- ఆసుపత్రుల పనితీరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.వాణీ తో మంత్రి తుమ్మల సమీక్ష "



**ఖమ్మం, పెన్ పవర్ జనవరి 8:** ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రజలకు మెరుగైన అద్భుత వైద్య సేవలందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణీ తో కలిసి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు, వసతులు, మెడికల్ కళాశాల స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఖరీదైన అన్ని వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందించాలన్నారు. అన్ని వసతులు, అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంచాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు అవసరమైన ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సకల సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యసేవలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైద్య సేవలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి తుమ్మల అన్నారు. గతంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి లో 500 పడకల సేవలు అందుబాటులో ఉండేవని కరోనా సమయంలో దానిని 420 పడకలకు తగ్గించారని, మళ్లీ 575 పడకలకు పెంచాలని ప్రతిపాదనలు చేశామని వాటిని తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. జిల్లాలోని కల్లూరు, సత్తుపల్లి, ఖమ్మం ఇతర ఆసుపత్రుల్లో అన్ని వసతులు ఆధునిక హంగులతో ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. రోగులకు మందులు సైతం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**ఖాళీ పోస్టుల భర్తీకి మంత్రి ఆదేశం....**

జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలని మంత్రి తుమ్మల ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లక్ష్యంగా ఆసుపత్రులు పనిచేయాలని సూచించారు. ఎక్కడ కూడా వసతులు లేవు పరికరాలు లేవనే మాట వినిపించకూడదని మంత్రి పేర్కొన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అన్ని వసతులతో పాటు వైద్యుల పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వివిధ విభాగాలలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని, వైద్య పరీక్షలు నిర్వహించేందుకు అన్ని విభాగాలలో టెక్నీషియన్స్ ప్రతినిత్యం అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఆస్పత్రిలో ఏ పరికరం కావాలన్నా దానిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.

**నూతన అంబులెన్స్ లు....**

ఆపదలో ఉన్న ప్రజలకు అత్యవసర సేవలందించేందుకు అంబులెన్స్ లు 104, 108 వాహనాలు అందుబాటులో ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కాలం చెల్లిన వాహనాల స్థానంలో కొత్త వాటిని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలు కాపాడడంలో అంబులెన్సులు 104, 108 పాత్ర అమోఘమని ఆయన పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన నూతన వాహనాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రాథమిక ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు విస్తృతం చేయాలన్నారు. ప్రజలకు వైద్యం అందలేదని మాట వినిపించ వద్దన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటంలో వైద్యుల పాత్ర ఎంత ముఖ్యమో అంబులెన్సుల పాత్ర ప్రముఖంగా ఉందన్నారు.


**సంక్రాంతి తర్వాత మెడికల్ కళాశాల శంకుస్థాపన...**

సంక్రాంతి తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా నిర్వహించనున్న మెడికల్ కళాశాలకు శంకుస్థాపనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణం అద్భుతంగా అత్యాధునికంగా ఉండాలన్నారు. అన్ని వసతులతో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు ఉండాలన్నారు. శరవేగంగా నిర్మాణం చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు.

**మెరుగైన సేవలు అందించాలి...**

వైద్యో నారాయణో హరి ....వైద్యుడు దేవుడితో సమానం...వైద్యులు రోగుల పట్ల ఎంతో శ్రద్ధతో సేవలందిస్తారని... ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు అన్ని వసతులు కల్పిస్తున్నామని.... బాధ్యతగా ప్రభుత్వ వైద్యులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి సూచించారు.
ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి తుమ్మల హెచ్చరించారు.వైద్యులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తుందన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసే ఆసుపత్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.
మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలని వైద్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహని కోరగా, పరిశీలించి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# మోడీ ది రైతు వ్యతిరేక ప్రభుత్వం






- కార్పొరేట్ల కోసమే నల్ల చట్టాలు
- జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను విరమింపజేయాలి
- రైతు సంఘం ఆందోళనలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం
- రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన, ధర్నా

**ఖమ్మం, పెన్ పవర్ జనవరి 08:** వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే దిశగా పాలన సాగిస్తున్న మోడీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన సబ్సిడీలను -ఎత్తివేయడంతో పాటు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించాలని ప్రయత్నిస్తుందన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పంటలకు మద్దతు ధర ప్రకటించాలని 44 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను ప్రభుత్వం ఉపసంహరింపజేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముందు వెంకటాయపాలెం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ మోడీ సర్కార్ వ్యవసాయ -రంగానికి సంబంధించి మూడు నల్ల చట్టాలను తీసుకు వచ్చిందని సుదీర్ఘ కాలం పాటు భారతదేశ రైతాంగం సాగించిన బహుముఖ పోరాటాలతో తాత్కాలికంగా మూడు నల్ల చట్టాల అమలును ఉపసంహరించుకుందన్నారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తులకు -సంబంధించి కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని ప్రకటించేందుకు హామీ ఇచ్చిందని కాని మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దొడ్డిదారిన నల్ల చట్టాల అమలుకు పూనుకుంటుందని హేమంతరావు తెలిపారు. వ్యవసాయ రంగానికి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని ప్రకటించడంలో విఫలమైందన్నారు. జాతీయ సంస్థలను, జాతి సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు అప్పగించే పనిలో ఉందని ఆయన స్పష్టం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన తెలిపారు. నల్ల చట్టాల రద్దు, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం అమలు కోసం 44 రోజులుగా దీక్ష చేస్తున్న జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహర దీక్షను ఉపసంహరింపజేయాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని వెంటనే ప్రకటించాలని లేని పక్షంలో ఆందోళనను ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం ప్రకటించేంత వరకు ఆందోళన



కొనసాగుతుందని ఆయన తెలిపారు. అనంతరం డిమాండ్స్ కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడికంటి -వెంకటరెడ్డి, రామ్మూర్తి, తాటి వెంకటేశ్వరరావు, జాగర్లమూడి రంజిత్ కుమార్, పగడాల మల్లేష్, పుచ్చకాయల సుధాకర్, కూచిపూడి రవి, -ఏనుగు గాంధీ, రైతు సంఘం నాయకులు యడ్లపల్లి శంకరయ్య, నల్లమోతు నర్సింహారావు, శ్రావణ్, మల్లికార్జున్, ఆనందరావు, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం





- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు
- స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ఖమ్మం, పెన్ పవర్ జనవరి 8:** రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ప్రజా భవన్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క), దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి, ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిపై జిల్లా కలెక్టర్ లతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని, అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు.

మహిళా సంఘాలు సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని, మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో స్మాల్,మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతంఅవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు.

హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయని, వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో 4 ప్రదేశాల్లో 24 ఎకరాల స్థలాన్ని సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు గుర్తించినట్లు,ఇంకా 150 ఎకరాల మేర స్థలం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలతో తదుపరి చర్యలకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ ఎస్ఇ సురేందర్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆహారాన్ని వృధా చేయకండి పేదల ఆకలి తీర్చండి

**పెదకూరపాడు,జనవరి 8 పెన్ పవర్: :** ఆహారాన్ని వృధా చేయకండి పేదలి ఆకలి తీర్చండని కలియుగంలో అన్నదానమే మోక్షానికి మార్గమని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడుకు చెందిన బాలినేని రామయ్య ఇంటివద్ద జరిగిన ఫంక్షన్ లో భోజనం మిగిలిన విషయాన్ని డాక్టర్ శ్రీనివాస్ జన చైతన్య సమితి వారికి తెల్పటంతో సంస్థ ప్రతినిధులు ఆహారాన్ని సేకరించి స్థానిక ముగ్గురు రాజుల తిరుణాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి (బూరలు,బొమ్మలు అమ్ముకునేవారితో పాటు చిరు వ్యాపారులు వివిధ (ప్రాంతాలనుంచి) తిరునాళ్లకు వచ్చిన వారికి అన్నదానాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ డబ్బులున్న ఆహారం అందుబాటులో లేక ఎంతోమంది పస్తులు ఉండే పరిస్థితి ఇలాంటి సమయంలో అలాంటివారికి భోజనం పెట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో గుడిపూడి అఖిల్ తదితరులు ఉన్నారు.

## లేని బకాయిలు చూపిస్తున్నారు

**ఆళ్లగడ్డ: పెన్ పవర్:** విజయ పాల డైరీ లో ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. చాగలమర్రి మండలం చక్రవర్తుల పల్లెలో విజయ పాల డైరీ కి ఐదు సంవత్సరాలుగా నేను నామినేషన్ వేస్తున్నాను. ఇన్ని రోజులు చూపించని బకాయిలు ఈరోజు ఎందుకు చూపిస్తున్నారు. ఏదైనా బకాయిలు ఉంటే పేపర్లు తీసుకొని వచ్చి ఎందుకు చూపించలేకపోతున్నారి అయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని అడ్డుపెట్టుకొని రెండు సంవత్సరాలు ప్రెసిడెంట్ గా లేకున్నా కూడా అధికార యంత్రాంగం అంతా అడ్డుపెట్టుకొని చైర్మన్ అవడం జరిగింది. ఇవన్నీ నేను బయట పెడతానని ఉద్దేశంతో ఈరోజు బకాయి ఉందంటునారు. సొసైటీ రద్దు అవ్వదు మేము కోర్టుకు వెళ్లడం జరిగింది అలాగే నాకు బకాయిలు ఉంటే ఇన్ని రోజులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. డైరెక్టర్ల మీటింగ్ జరిగితే అది నంద్యాల లోనైనా జరగాలి లేకుంటే కర్నూల్ లో అయినా జరగాలి ఈ రెండు చోట్ల లేకుండా చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి ఇంట్లో డైరెక్టర్ల మీటింగ్ పెట్టుకోవడం జరిగింది. మా తరఫున నలుగురు డైరెక్టర్లు ఉన్న వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా మీటింగ్ ఎలా జరిపారని అడిగారు.

## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**వనపర్తి పెన్ పవర్:** స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని వనపర్తి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు గన్నోజి మోనాచారి అన్నారు.వేలాదిమంది స్వర్ణకారులు కార్పోరేట్ సంస్థలు వల్ల నష్టపోయి చేతివృత్తుల లేకుండా పోయాయని మూడు పూటలు కూడా కష్టంగా జీవనం సాగిస్తున్నారని అన్నారు స్వర్ణకారులకు ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా ఐదు లక్షల రూపాయలుసబ్సిడీ రుణాలను ఇవ్వాలని ఇల్లు లేని నిరుపేదలందరికీ మంజూరు చేయాలని గన్నోజిమోనాచారిరాష్ట్ర ముఖ్యమంత్రినిరాష్ట్ర ప్రధాన కార్యదర్శినిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి కలిసి వినతి పత్రాలు ఇస్తామని గన్నోజి మోనాచారి తెలియజేశారు.

## ఫార్ములా ఈ-రేసు కేసు.. ఏసీబీ విచారణకు హాజరైన అర్వింద్ కుమార్



**హైదరాబాద్: పెన్ పవర్:** ఫార్ములా ఈ-రేసు కేసులో ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ఆయన ఏ2గా ఉన్నారు. నిధుల బదలాయింపులో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. తన పరిధిలో ఉన్న హెచ్ఎండీఏ నుంచి ఎఫ్ఈవో(ఫార్ములా-ఈ ఆపరేషన్స్)కు హెచ్ఎండీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బీఎల్ఎన్ రెడ్డి ద్వారా నిధులు బదిలీ చేసినట్లు సమాచారం. అప్పటి మంత్రి కేటీఆర్ (ఖుఫీ) ఆదేశాలతోనే నిధులు బదిలీ చేసినట్లు గతంలో అర్వింద్ కుమార్ ప్రభుత్వానికి వివరణ ఇచ్చారని సమాచారం.

## ఆలయ హుండీలో చోరీ

**గురజాల: పెన్ పవర్:** పల్నాడు జిల్లా గురజాల మండలంలోని దైద బిలంలో ఉన్న శ్రీగంగా పార్వతి సమేత అమరలింగేశ్వరస్వామి హుండీని ఓ వ్యక్తి ధ్వంసం చేసి రూ.10 వేలు అపహరించాడు. ఆలయంలో దొంగతనం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం ఉదయం వాచ్మెన్ బిలం తలుపులు తెరిచి చూడగా హుండీ ధ్వంసమైనట్లు గుర్తించి ఈవో పూర్ణ చంద్రరావుకు సమాచారం అందించారు. ఈమేరకు ఈవో పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఆలయానికి చేరుకొని సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడ్ని గుర్తించారు. జరిగిన ఘటనపై ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రసిద్ధ శైవక్షేత్రం దైద అమరలింగేశ్వర స్వామి వారి వారి బిలంలో కొంతమంది దుండగులు చోరీ చేశారని , ఈ చోరీలో సుమారు పదివేల రూపాయలు నగదు దుండగులు అపహరించారని వారు తెలిపారు. జరిగిన ఘటనపై గురజాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా , గురజాల పోలీసులు కేసు నమోదు చేసారు.

## చల్లా ప్రభాకరరావు ను పరామర్శించిన ముద్రగడ పద్మనాభం

**ఆలమూరు: పెన్ పవర్:**మాతృ వియోగంతో బాధపడుతున్న కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ ప్రముఖుడు ఆలమూరు గ్రామానికి చెందిన చల్లా ప్రభాకరరావు ను మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం బుధవారం పరామర్శించారు. చల్లా ప్రభాకరరావు మాతృమూర్తి శ్రీమతి చల్లా మునీశ్వరమ్మ డిసెంబర్ 26న స్వర్గస్తులయ్యారు. ఆమె ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా సుదీర్ఘకాలం పని చేసారు.సోషల్ వర్కర్. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ ప్రభాకరరావు కుటుంబంతో గత మూడు తరాలుగా తమ కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉన్నారనీ, తమ బంధువుల నీ ఆయన అన్నారు. ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు,ఐక్యకాపునాడు ఉపాధ్యక్షులు,సీనియర్ న్యాయవాది జొన్న పల్లి సత్యనారాయణ, చల్లా సత్యనారాయణ( నానాజీ) చల్లా భూషణం ( బుజ్జి), కొత్తపేట న్యాయవాది, ప్రముఖ వ్యాపారవేత్త కొప్పుల వీర వెంకట సత్యనారాయణ (సూరిబాబు), శ్రీపతి వీర్రాజు,పురుషోత్తం వీర్రాజు,లంకే వెంకటరెడ్డి, ఆలమూరు మాజీ జడ్ పిటిటిసి ఆర్ శేషగిరిరావు, మాజీ ఉప సర్పంచ్ చల్లా సత్యనారాయణ, చల్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల నుండి బస్సు రావడం లేదంటూ జనగామ విద్యార్థుల నిరసన

### మంబాపూర్ రోడ్డు ప్రధాన రోడ్డ పైన బైఠాయింపు

### తాండూర్ ..హైదరాబాద్ నిలిచిపోయిన వాహనాలు

### స్థానిక నేతలు ఫోన్ లోఎమ్మెల్యేకు సమాచారం

**వికారాబాద్: పెన్ పవర్:**పెద్దముల్ మండలం జనగామ గ్రామం నుండి మంబాపూర్ తాండూర్ కు వెళ్లే కాలేజీ స్కూల్ విద్యార్థులకు వారం రోజుల నుండి బస్సు రాక ఇబ్బంది పడుతున్నాం. కాలినడక. ఆటోలలో ద్వారా వెళ్తున్నామని నేపథ్యంలో ఈ విషయం తాండూర్ డిఎంకు తెలిపిన స్పందించకపోవడంతో అందోళనకు దిగామని విద్యార్థులు, తల్లిదండ్రులు అన్నారు. మంబాపూర్ రోడ్డుపైన బైటాయించారు. తాండూర్ నుండి వికారాబాద్ హైదరాబాద్ వెళ్లే వాహనాలు అర్ధగంట ఆగిపోవడం జరిగింది. విషయంన్ని తెలుసుకున్న పెద్దముల్ పోలీసులు సంఘటన స్థలం చేరుకొని సముదాయించినారు. స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే తో ఫోన్లో మాట్లాడి డిఎంకు తెలపడంతో అయన బస్సు వేస్తామని హామీ ఇచ్చారు. దాంతో అందరూ శాంతించారు .

## కూకట్ పల్లి నియోజకవర్గం లో పర్యటించిన మేయర్ విజయలక్ష్మీ

**హైదరాబాద్: పెన్ పవర్:**జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బుధవారం ఉదయం కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటించారు. మూసాపేట లో స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకునన్నారు. క్షేత్ర స్థాయిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బాలానగర్ లో జరుగుతున్న నాలా పనులను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అల్లాపూర్ లో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశం ఇచ్చారు. క్యాబా మజీద్ వద్ద మురికి నీటి కాలువ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

## శ్రీ చైతన్య భారతి ఉన్నత పాఠశాల నందు అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీల కార్యక్రమం.......

**చాగలమర్రి పెన్ పవర్:**చాగలమర్రి గ్రామంలోని శ్రీ చైతన్య భారతి ఉన్నత పాఠశాల నందు బుధవారం నాడు సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లల తల్లులచే నిర్వహించడనీ జరిగింది. ముగ్గుల పోటీల కార్యక్రమంలో గెలుపొందిన వారికి మండల విద్యాశాఖ అధికారి-2 న్యామతుల్లా బహుమతులను అందచేయటం జరిగింది.మొదటి బహుమతి గా శ్రీ విద్యకు 2016/-, రెండవ బహుమతి రామిగాళ్ల విజయ రాణికి 1516/-, మూడవ బహుమతి శుభాషిణి కి 1016/-, నాలుగో బహుమతి మేరీ ప్రసన్నకు 516/-, ఐదవ బహుమతి శ్రీలక్ష్మికి 516/- మిగతా వారందరికీ చీరలు, క్యారీ బాక్సులను బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ న్యామతుల్లా పాఠశాలలో ఇంత చక్కగా ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించిన పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ చరిత్ర లేనిదే మనము లేమని సంస్కృతి సాంప్రదాయాలు అనేవి తరతరాలుగా అలాగే కొనసాగాలని, అందరూ ఐకమత్యంగా వీటిని నిర్వహించాలని, ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి. మల్లికార్జునరావు , ఏవో పి.చంద్రకళ , డైరెక్టర్ పి.శారద , అకాడమీ డైరెక్టర్ చంద్రమౌళి , ప్రధానోపాధ్యాయులు డి.మహమ్మద్ రఫీ , పాఠశాల ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొనడం జరిగింది.

# మీర్ పేట్ లో బీజేవైఎం నిరసన



**రంగా రెడ్డి: పెన్ పవర్:** మంగళవారం నాడు బీజేపీ కార్యాలయం పై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడంపై బుధవారం బీజేవైఎం నిరసన వ్యక్తం చేసింది. మీర్ పేట్ చౌరస్తా లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నిస్తున్న సమయం లో పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.దీంతో బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించే నిరసన వ్యక్తం చేశారు. బీజేవైఎం రంగా రెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చింతల రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలన మొత్తం విధ్వంసకరంగా సాగుతుందని మండిపడ్డారు. కార్యకర్తల పై,పార్టీ ఆఫీస్ పై దాడి చేసిన గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలని చింతల రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజెపి కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని తిరిగి దాడి చేస్తే కాంగ్రెస్ నాయకులు ఒకరు కూడా బయట తిరుగలేరని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీల పై పాలన పై దృష్టి సారించాలని సూచించారు. అందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేసి మీర్ పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

పెన్ పవర్



వరంగల్

వరంగల్ అర్బన్ | వరంగల్ రూరల్

## జగన్ ఎఫెక్ట్.... మై హోమ్ లీజులు రద్దు

**అనంతపురం, జనవరి 8, పెన్ పవర్:** తనకు మీడియా సపోర్ట్ లేదంటూనే.. గత ఐదేళ్లుగా పాలన చేశారు జగన్. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం నుంచి చాలా రకాల ప్రయోజనాలు పొందింది ప్రధాన మీడియా. ఏపీ ప్రభుత్వం దూకుడు నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా గత ప్రభుత్వం అడ్డగోలుగా ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఏపీవ్యాప్తంగా ఉన్న లైమ్ స్టోన్ లీజుల విషయంలో పున సమీక్షిస్తోంది. అందులో భాగంగా మై హోమ్ గ్రూపునకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని భావిస్తోంది. వైసిపి ప్రభుత్వం అనంతపురం తో పాటు చాలాచోట్ల లైమ్ స్టోన్ లీజులను 50 ఏళ్ల వరకు మై హోమ్ గ్రూపునకు కేటాయించింది. వీటిని రద్దు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇది సంచలన అంశంగా మారింది.మై హోమ్ గ్రూపునకు చెందినదే టీవీ 9. గత ఐదేళ్లుగా వైసీపీకి అనుకూలంగా వ్యవహరించింది ఈ మీడియా. మై హోమ్ గ్రూప్ చైర్మన్ రామేశ్వరరావు, ఆయన కుమారుడు టీవీ9 మీడియాను వైసీపీకి అప్పగించినట్లు విమర్శ ఉంది. దాని ప్రతిఫలంగా రాష్ట్రవ్యాప్తంగా అడ్డగోలు లీజులు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లుగా టీవీ9 తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేసుకుంది. చంద్రబాబుతో పాటు లోకేష్ కు వ్యతిరేకంగా కథనాలు వండి వార్చింది. ఒకానొక దశలో వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడింది. కానీ యాజమాన్యం ఎటువంటి చర్యలకు దిగలేదు. అయితే నాడు వైసిపికి టీవీ9 మీడియాను అప్పగించడమే అందుకు కారణం.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మై హోమ్ గ్రూపునకు కేటాయించిన లీజులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే గ్రూప్ చైర్మన్ రామేశ్వరం తో పాటు ఆయన కుమారుడు చంద్రబాబును కలిశారు. లీజులను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అయితే దీనిపై చంద్రబాబు నుంచి ఎటువంటి స్పందన రాలేనట్లు సమాచారం. గతం మాదిరిగా చంద్రబాబు ఉదాసీనంగా వ్యవహరించే అవకాశం లేదు. ఈ విషయంలో పార్టీ యువనాయకత్వం ఆలోచన మరోలా ఉంది. ఇటువంటి వారి విషయంలో ఎంతవరకైనా ముందుకెళ్లాలని యువ నాయకత్వం భావిస్తోంది. అందుకే గనుల లీజు విషయంలో మై హోమ్ గ్రూపునకు డోర్ క్లోజ్ అయినట్లు సమాచారం. మరి టీవీ9 ద్వారా ఏపీ ప్రభుత్వంపై అదే దూకుడుతో ముందుకు వెళ్తారా? వెనక్కి తగ్గుతారా అన్నది చూడాలి.

## ఓ వైపు చలి... మరో వైపు వైరస్




**హైదరాబాద్, జనవరి 8, పెన్ పవర్:** రెండు తెలుగు రాష్ట్రాల్లో చలిగాలుల తీవ్రత తగ్గలేదు. రోజురోజురోకూ కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి.మరోవైపు హెచ్ఎంపీవీ వైరస్ భయపెడుతుంది. చలికాలంలో వైరస్ వ్యాప్తి చెందుతుందన్న భయంతో ఈ చలి ఎప్పుడు తగ్గుతుందా? అని అందరూ వెయిట్ చేస్తుంటారు. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు వణికిపోతున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం పది గంటల వరకూ చలి తీవ్రత అస్సలు తగ్గడం లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు బయటకు రావడానికే భయపడుతున్నారు. ఉదయం విధులకు వెళ్లాల్సిన వారు సయితం చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. గీజర్ల వాడకం పెరిగిపోయింది. కరెంట్ బిల్లు కూడా తడిసి మోపెడవుతుంది. తెలంగాణలో చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మెదక్ లో అత్యల్పంగా 9.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారుల తెలిపారు. పటాన్‌చెరులో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాల్లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. చలి మంటలతో చలి నుంచి అనేక మంది కాపాడుకుంటున్నారు. అయితే చలి తీవ్రత కారణంగా అనేక మంది వ్యాధుల బారిన పడుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరం వంటి రోగాలతో ఆసుపత్రులకు వస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులన్నీ ఇటువంటి రోగాలతో వస్తున్న వారితో కిటకిట లాడుతున్నాయని వైద్యనిపుణుల చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ఏరియాలోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో చలి చంపేస్తుంది. ఏపీలోని ఏజెన్సీల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో పాటు హెచ్ఎంపీవీ వైరస్ ఈ కాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని భావించి ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. హైదరాబాద్ వంటి నగరంలో ఉదయం పది గంటల వరకూ వీధులన్నీ నిర్మానుష్యంగాకే కనిపిస్తున్నాయి. చలి దెబ్బకు వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయని చిరు వ్యాపారులు చెబుతున్నారు. చలికి పండ్ల విక్రయాలు కూడా తగ్గాయంటున్నారు. మరో నాలుగు రోజులు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నా, శివరాత్రి వరకూ చలి ఇలాగే ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఫిబ్రవరి 12 నుంచి మేడారం జాతర

**హైదరాబాద్, జనవరి 8, పెన్ పవర్:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతర తేదీ ఖరారైంది. ఫిబ్రవరి 12 నుంచి ఫిబ్రవరి 15వరకు మేడారం మినీ జాతర జరగనుందంటూ 2024 అక్టోబర్‌లోనే మేడారం ఆలయ ట్రస్టు షెడ్యూల్‌ను ప్రకటించింది. జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారభించాలని మేడారం పూజారుల సంఘం రాష్ట్ర దేవదాయ శాఖ అధికారులనుకోరింది. కాగా తాజాగా ఈ జాతర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష చేపట్టారు. భక్తులకు సౌకర్యాలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ మీటింగ్ కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర అధికారులు హాజరయ్యారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి సీతక్క, అధికారులను ఆదేశించారు. మేడారం పూజారుల ప్రకారం, నాలుగు రోజులపాటు జరగనున్న ఈ జాతరలో భాగంగా.. ఫిబ్రవరి 12న ఆలయ శుద్ధి, పూజలు, గ్రామ నిర్బంధంతో సహా ఆచారాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 13 న, సమ్మక్క - సారలమ్మ దేవతలను పసుపు, కుంకుమలతో పూజిస్తారు. ఫిబ్రవరి 14, 15న మండమెలిగే కార్యక్రమం జరగనుంది. రాష్ట్రప్రభుత్వం రెండేళ్లకు ఒకసారి మేడారం జాతరను నిర్వహిస్తుండగా.. భక్తుల అభ్యర్థన మేరకు ఇటీవలి కాలంలో మినీ జాతర (మండ మెలిగే)ను నిర్వహిస్తున్నారు. కాకతీయ రాజులకు ఎదురించి పోరాడిన ఆదివాసీ మహిళలు సమ్మక్క, సారక్కలను స్మరించుకునేందుకు ఈ జాతరను నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం తాడ్వాయి మండలంలోని చిన్న మేడారం గ్రామంలో నిర్వహించే సమ్మక్క-సారక్క జాతరకు గిరిజనలతో పాటు, పలు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తారు.తెలంగాణలో జరిగే ఈ అతిపెద్ద జాతరకు రాష్ట్రం నుంచి మాత్రమే కాకుండా మహారాష్ట్ర, ఒరిస్సా, చత్తీస్ఘఢ్ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. వనదేవతలకు బంగారం (బెల్లం) రూపంలో తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఆ సమయంలో వనంలో కొలువైన వనదేవతకు జనం మధ్యకు రావడంతో అడవంతా జనసంద్రమవుతుంది. అయితే మహా జాతర నిర్వహించిన మరుసటి సంవత్సరం మినీ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనుంది. మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, రవాణా, భద్రత ఏర్పాట్లతో పాటు పలు ఏర్పాట్లు చేయనుంది.

# తెలుగు రాష్ట్రాల్లో చర్చ.. ఎవరు బెటర్...



**హైదరాబాద్, జనవరి 8, పెన్ పవర్:** ఎన్నికల సమయంలో అన్నిరాజకీయ పార్టీలు అలివి కాని హామీలు ఇస్తాయి. ఆ హామీలను విని ప్రజలు పట్టం కడతారు. తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలు విషయంలో అధికార పార్టీ గత ప్రభుత్వం పై నెపం నెట్టే ప్రయత్నం చేస్తుంది. అది ఆంధ్రప్రదేశ్ అయినా.. తెలంగాణ అయినా ఒక్కటే. గత ప్రభుత్వాలు చేసినఅప్పుల కారణంగా తాము సంక్షేమ పథకాలను అమలు చేయలేకపోతున్నామని అక్కడ చంద్రబాబు, ఇక్కడ రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారు. ప్రజలకు అవన్నీ అనవసరం. ఎన్నికలకు ముందు అప్పుల గురించి ముందే తెలిసినా ఎన్నికల ప్రచారంలో మాత్రం హామీలు ఇచ్చి ఇప్పుడు కోత పెట్టడం పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పది వేల రూపాయలతో కలిపి తాము పది వేలు కలిపి అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలోనే రైతులకు సాయం అందిస్తామని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం కూడా అదే మాదిరి నాడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కలిపి రాష్ట్ర నిధులను చేర్చిరైతులు సాయం అందచేసింది. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో రైతు లకు పెట్టుబడి సాయాన్ని పదివేలు కేంద్రం ఇస్తే పది వేలు ప్రభుత్వం ఇస్తామని ప్రకటించడం ఎంతవరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడే పదివేల రూపాయలు కోత పెట్టారని రైతులు అంటున్నారు.నాడు వైసీపీ ప్రభుత్వం కూడా అప్పట్లో ఆరువేలు కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు వేల రూపాయలను కలిపి పన్నెండు వేల రూపాయలను రైతులకు చెల్లించేది. కానీ చంద్రబాబు ఇరవై వేల రూపాయలు సాయం చేస్తామని ప్రకటించడంతో గత ఎన్నికల్లో రైతులందరూ కూటమి ప్రభుత్వం వైపు మొగ్గు చూపారు. దీంతో అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం చంద్రబాబు తమ ప్రభుత్వం నుంచి పదివేల రూపాయలను మాత్రమే రైతులకు ఇవ్వడమేంటన్న ప్రశ్నఎదురవుతుంది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక్కసారిగా పదివేల రూపాయలకు పెంచింది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం పెంచకపోతే చంద్రబాబు ఇచ్చేవారు కాదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే తమది కూటమి ప్రభుత్వం కాబట్టి రెండు పార్టీలూ కూటమిలో ఉన్నాయి కాబట్టి తాము కలసి సాయం అందచేస్తామని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు.మరొక వైపు తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి రైతులకు పన్నెండు వేల రూపాయలు ప్రకటించారు. కేవలం రైతులకు మాత్రమే కాదు వ్యవసాయకూలీలకు కూడా సాయం అందచేస్తామని ప్రకటించారు. తెలంగాణలో రైతులకు అదనంగా రెండు వేల రూపాయలు అందుతున్నాయి. తెలంగాణలోని రైతులకు కూడా కేంద్ర ప్రభుత్వం పది వేల రూపాయలు ఇస్తుండగా, రేవంత్ రెడ్డి సర్కార్ పన్నెండు వేల రూపాయలు ఇస్తుంది. అంటే ఇక్కడ అదనంగా రెండు వేల రూపాయలు చెల్లిస్తుంది. ఇక్కడ కూడా తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు పదిహేను వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని ప్రకటించింది. అయితే దానిని మూడు వేల రూపాయలు తగ్గించిందన్న విమర్శలు కూడా విపక్షాల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ ఆంధ్రప్రదేశ్ తో పోల్చుకుంటే తెలంగాణ లో రైతులకు అదనంగా రెండు వేల రూపాయలు రైతు భరోసా నిధులు జమ అవుతుండటంతో ఏపీ కంటే తెలంగాణాయే బెటర్ అన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. అంటే చంద్రబాబు కంటే రేవంత్ రెడ్డి బెటర్ అంటూ కొందరు నెట్టింట కామెంట్స్ పెడుతున్నారు.

# హరీష్ రావుకు పార్టీ బాధ్యతలు



**హైదరాబాద్, జనవరి 8, పెన్ పవర్:** ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఒక స్పష్టత అయితే వచ్చింది. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ అరెస్ట్ ఖాయమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఏసీబీ అరెస్ట్ చేస్తే బయటకు బెయిల్ పై వచ్చేందుకు ఎంత సమయం పడుతుందో కూడా తెలియదు. దీంతో న్యాయనిపుణులతో న్యాయపరమైన అంశాలు మాత్రమే చర్చించిన కేటీఆర్ పార్టీ కార్యక్రమాలను ఎవరు తీసుకెళతారన్న దానిపై కూడా గులాబీ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. నందినగర్ లోని కేటీఆర్ నివాసం నుంచే ఎర్రవెల్లి ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ తో కూడా ఈ విషయాలను చర్చించినట్లు తెలిసింది. కేటీఆర్ అరెస్ట్ తర్వాత ఎవరి నాయకత్వంలో పార్టీ పనిచేయాలన్న దానిపై కూడా సమాలోచనలు జరిపారు. అయితే కొందరు ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత పేరు చెప్పారని తెలిసింది. అయితే కేసీఆర్ ఇందుకు అంగీకరించలేదని అంటున్నారు. కవితకు పార్టీ పగ్గాలు తాత్కాలికంగానైనా అప్పగించేందుకు కేసీఆర్ సుముఖత వ్యక్తం చేయలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. హరీశ్ రావు విషయంలోనూ ఆయన అంత సుముఖంగా లేరని చెబుతున్నారు. కవిత, హరీశ్ రావుల పేర్లు కేటీఆర్ జైలుకు వెళ్లిన తర్వాత పార్టీ కార్యక్రమాలను చేపడితే బాగుంటుందన్న సూచనలను కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తోసిపుచ్చినట్లు చెబుతున్నారు. కేటీఆర్ లేని సమయంలో పార్టీ కార్యక్రమాలను ఎవరు పర్యవేక్షించాలన్న దానిపై తాను నిర్ణయం తీసుకుంటానని కేసీఆర్ నేతలకు చెప్పినట్లు తెలిసింది.కానీ నేతలు చెబుతున్న సమాచారం మేరకు కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగుతారని చెబుతున్నారు. మరొకరికి పార్టీ పగ్గాలు అప్పగించడం కంటే తానే బయటకు వచ్చి పార్టీ కార్యక్రమాలకు పిలుపునివ్వడం మంచిదన్న యోచనలో కేసీఆర్ ఉన్నారని అంటున్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి కావడంతో తాను ఇకబయటకు రాక తప్పదని కూడా కేసీఆర్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. తానే వచ్చి రాష్ట్ర వ్యాప్త పర్యటన చేసి రాష్ట్రంలో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేటీఆర్ అరెస్ట్ అయిన వెంటనే ఎర్రవెల్లి ఫాం హౌస్ నుంచి కేసీఆర్ బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని, రాష్ట్ర వ్యాప్త పర్యటనకు ముందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఎండగట్టేందుకు ఆయన రెడీ అవుతున్నట్లు గులాబీ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

### రిస్క్ తీసుకుంటున్న కేటీఆర్

ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కట్టివేసింది. అరెస్టు నుంచి కల్పించిన రక్షణ కూడా ఎత్తి వేసింది. ఉదయం తీర్పు రాగానే సాయంత్రం అలా కేటీఆర్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన న్యాయపోరాటం ఆయనకు రిస్క్‌గా మారుతుందని.. ధైర్యంగా నిలబడి విచారణ ఎదుర్కొంటే ప్రజల నుంచి సానుభూతి అయినా వస్తుందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో ఉంది. ఇప్పుడు సుప్రీంలోనూ ఊరట లభించకపోతే అన్ని న్యాయపరమైన అవకాశాలను కోల్పోవడంతో పాటు కేసులో ఏదో ఉందని అందుకే ఆయనకు రిలీఫ్ దక్కలేదని ప్రజల్లో ప్రచారం జరిగే అవకాశం ఉంది. ఫార్ములా ఈ రేసు కేసులో ఎలాంటి అవినీతి లేదని కేటీఆర్ గట్టిగా వాదిస్తున్నారు. ఇందులో పస లేదని లొట్టపీసు కేసు అని హైకోర్టు క్వాష్ పిటిషన్ కొట్టివేసిన తర్వాత కూడా వ్యాఖ్యానించారు. అందుకే ఆయన న్యాయపోరాటానికి మొగ్గు చూపారు. ఈ క్రమంలో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే సుప్రీంకోర్టు వరకూ వెళ్లడం ఎందుకని తప్పు చేయనప్పుడు ఎందుకు అలా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. నిజాయితీ పరుడు అయితే నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేస్తోంది. అయితే రాజ్యాంగపరమైన అన్ని అవకాశాలను వినియోగించుకునే హక్కు తనకు ఉందని.. అందుకే సుప్రీంకోర్టుకు పోయామని న్యాయపోరాటం చేస్తున్నామని కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఏసీబీ లేదా ఈడీ ఎలాంటి దూకుడు చర్యలు తీసుకున్నా కేటీఆర్ కు రాజకీయంగా ప్లస్ అవుతుందనే అంచనాలు ఉన్నాయి. అరెస్టులు చేయడం వల్ల రాజకీయంగా ఆయనకు సానుభూతి వస్తుంది తప్ప దాని వల్ల ఉపయోగం ఏమీ ఉండదని ఇప్పటి వరకూ జరిగిన రాజకీయాలతో ఎవరికైనా అర్థం అవుతుందని కాంగ్రెస్ నేతలూ బహిరంగంగానే చెబుతున్నారు. అదే కక్ష సాధింపులు అనే భావన ప్రజలకు రాకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలనూ వినియోగించుకున్న తర్వాత అరెస్టు చేస్తే కేటీఆర్ తప్పు చేసినందునే న్యాయవ్యవస్థ రిలీఫ్ ఇవ్వలేదన్న అభిప్రాయం ప్రజల్లోకి వెళ్తుంది. అప్పుడు అరెస్టు చేసినా రియాక్షన్ రాదని అనుకుంటూ ఉండవచ్చు. అందుకే అరెస్టు చేయకుండా కేటీఆర్ కు అన్ని న్యాయపరమైన అవకాశాలను కల్పిస్తున్నారని భావిస్తున్నారు. పిటిషన్ వేయడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు కానీ రాజకీయంగా ఎలాంటి పరిణామాలు వస్తాయన్నదానిపైనే కేటీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే ఏసీబీ సుప్రీంకోర్టులో కేవియట్ వేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏసీబీ అధికారులు గ్రీన్ కో తో పాటు సబ్సిడరీ కంపెనీల్లో సోదాలు ప్రారంభించారు. ఈ కేసులో ఏ టుగా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కు?మార్, ఏ త్రీగా ఉన్న హెచ్ఎండీఏ మాజీ ఉన్నతాధికారి బీఎల్ఎన్ రెడ్డిలకు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. వారు కూడా విచారణకు హాజరు కాలేదు. తమకు సమయం కావాలని కోరారు. దాంతో వారికీ మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. వారిని ప్రశ్నించిన తర్వాతనే కేటీఆర్ ను ప్రశ్నించాలని ఈడీ అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. విచారణలకు అయితే హాజరవుతారు కానీ.. ఏసీబీ కానీ ఈడీ కానీ సుప్రీంకోర్టులో పిటిషన్ తేలే వరకూ చర్యలు తీసుకోకపోవచ్చన్న వాదన వినిపిస్తోంది.

# ఆగని రేషన్ బియ్యం దందా



**విజయవాడ, జనవరి 8, పెన్ పవర్:** సీజ్ ద షిప్ డ్రామా ముగిసింది. రేషన్ బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక కాకినాడ పోర్టు విడిచిపోయింది. రేషన్ బియ్యం అక్రమాలు మాత్రం ఆగలేదు. కొద్ది నెలల క్రితం చోటు చేసుకున్న హంగామాతో రేషన్ బియ్యం ధర మాత్రం కిలోకు రెండు రుపాయలు పెరిగింది ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేస్తామంటూ చేసిన హంగామా ప్రకటనలకే పరిమితం అయ్యింది. ఊరురా రేషన్ బియ్యం అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పోర్టుల్లో తనిఖీలు, మిల్లుల్లో సోదాలతో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు అడ్డు కట్ట పడుతుందని భావించినా అందుకు భిన్నంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఉంది. గతంలో దొంగచాటుగా సాగిన వ్యవహారం ఇప్పుడు బహిరంగంగానే సాగుతోంది. ఊరురా మొబైల్ డెలివరీ యూనిట్లలోనే బియ్యం కొనుగోళ్లు సాగుతున్నాయి. గతంలో సివిల్ సప్లైస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారనే భయం కాస్తో కూస్తో ఉండేది. ప్రస్తుతం ఆ భయం కూడా పోయింది.ఏపీలో మూడు నెలల క్రితం రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారాలపై జరిగిన హంగామాతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారానికి అడ్డుకట్ట పడుతుందని భావించారు. కాకినాడ పోర్టులో పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఎపిసోడ్‌తో ఈ దందాకు అడ్డుకట్ట పడినట్టే అనుకున్నారు. పవన్ కళ్యాణ్ స్వయంగా తనిఖీలు చేసిన స్టెల్లా నౌకకు సైతం కస్టమ్స్ క్లియరెన్స్ లభించడంతో సోమవారం బయల్దేరి వెళ్లిపోయింది.రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారాల సిండికేట్లు చేతులు మారినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రతి జిల్లాలో మండలాల వారీగా రేషన్ దుకాణాలను నడిపించే అక్రమ సిండికేట్లలో కొత్త ముఖాలు ప్రవేశించాయి. ఇప్పటి వరకు ఈ తరహా దందాలు నడిపిన వ్యక్తుల చేతుల్లోంచి కొత్త వ్యక్తులు వాటిని దక్కించుకున్నారు. ప్రతి మండలంలో ఉన్న రేషన్ దుకాణాలను అధికార పార్టీల నేతల అనుచరులు తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తినడానికి వినియోగించే సన్న రకాలు కాకపోవడంతో రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ లెక్కల ప్రకారం కోటి 55లక్షల కుటుంబాలు ఉంటే అందులో కోటి 48లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 5 కేజీల చొప్పున బియ్యం పంపిణీ జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న కార్డులకు బియ్యం పంపిణీ కోసం ఏటా 30లక్షల టన్నుల బియ్యం అవసరం అవుతున్నాయి. వీటిలో 80శాతానికి పైగా పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం ఒక్కో కిలో బియ్యం సేకరించి కార్డులకు అందించడానికి రూ.43.50ఖర్చు చేస్తుంటే ఆ బియ్యాన్ని రూ.10-12కు అమ్మేస్తున్నారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం హడావుడి మొదలయ్యాక ఆ ధర రూ.2మేరకు పెంచి కొనుగోలు చేస్తున్నారు.ప్రస్తుతం ఏపీలో కోటి 48లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నవాయి. వీటిలో 92లక్షల కార్డులకు కేంద్ర ప్రభుత్వం నుంచి రేషన్ అందుతోంది. మరో 56లక్షల కార్డుల్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. రేషన్ కార్డులకు అందించే బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5700కోట్లను వెచ్చిస్తోంది. కేంద్రం ఇచ్చే వాటాతో కలిపితే అది రూ.13వేల కోట్లకు చేరువలో ఉంటుంది. రేషన్ కార్డులతోనే ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట?, డిబిటి పథకాలను ముడిపెట్టడంతో ఏదో ఒక మార్గంలో రేషన్ కార్డును దక్కించుకుకుంటున్నారు.చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే బియ్యాన్ని 90శాతం మంది ఆహారంగా వినియోగించడం లేదు. ప్రభుత్వం బోనస్ కలిపి రైతుల నుంచి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పేదలకు ఆహారంగా సరఫరా చేస్తోంది. ఇలా కిలోకు రూ.43.50 ఖర్చవుతోంది. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారికి 20కిలోల బియ్యం ప్రభుత్వం రైస్ కార్డుపై ఇస్తోంది. అంటే నెలకు ఒక్కో కుటుంబానికి రూ.870 ఖరీదైన బియ్యం అందుతోంది.అదే బియ్యాన్ని కార్డు దారుడు తీసుకోకుండా రేషన్ దుకాణాలు, మొబైల్ వాహనాలకే వదిలేస్తే కిలోకు రూ.10-12 కార్డుదారుడికి చెల్లిస్తున్నారు. కార్డులో నలుగురు సభ్యులు ఉంటే బియ్యంకు బదులుగా రూ.200 వారికి ఇస్తున్నారు.ఏడాదికి సగటున రూ.10,440 విలువైన బియ్యాన్ని రూ.2400కు అమ్మేసుకుంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి నెల 3,24, 797 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డులకు చెల్లిస్తున్నారు. ఇందులో బీపీఎల్ కార్డులు, ఏపిఎల్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన కార్డులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, మిడ్ డే మీల్స్, అన్నపూర్ణ స్కీమ్, అదనపు ఏపిఎల్ కార్డులు ఉన్నాయి. మొత్తం 3.24లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో 80శాతం పైగా తిరిగి బ్లాక్ మార్కెట్లకే వెళుతోంది. ఏడాదికి రూ.25లక్షల టన్నుల బియ్యం ఇలా పోర్టుల నుంచి తరలిపోతోంది. దీని ద్వారా నేతలు కళ్లు చెదిరేలా సంపాదిస్తున్నారు.రేషన్ కార్డు దారుల నుంచి రూ.10కు కొనుగోలు చేసే బియ్యాన్ని దళారులు రూ.16-18కు మండల, జిల్లా స్థాయి విక్రేతకు అందిస్తారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం మాఫియాను నియంత్రించే నాయకులు ఉన్నారు. రేషన్ వాహనాలు, దుకాణాల నుంచి బియ్యాన్ని నేరుగా వీరికి అందిస్తారు. ఒక్కో మండలంలో నెలకు సగటున 250-300 మెట్రిక్ టన్నుల బియ్యం బ్లాక్ మార్కెట్లకు తరలిపోతోంది. ప్రతి నెల రెండున్నర లక్షల కిలోల నుంచి 3లక్షల కిలోల బియ్యాన్ని రేషన్ మాఫియా సొమ్ము చేసుకుంటుంది.జిల్లా స్థాయి మాఫియా

నుంచి మద్యం తయారీ దారులు, ఎగుమతి దారులకు చేరే సరికి దాని ధర గరిష్టంగా రూ.36-38కు చేరుతోంది. రేషన్ కార్డుదారుడికి రూ.10 దక్కితే అదే బియ్యం మీద దళారులు కిలోకు రూ.26-28వరకు సంపాదిస్తున్నారు. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలకు రేషన్ బియ్యం మిఠాయిలా మారింది.ప్రభుత్వం మారిన వెంటనే రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించింది. వాస్తవానికి రేషన్ దుకాణాలు, బియ్యం తరలింపు దందా మాత్రమే చేతులు మారింది. గత ఆర్నెల్లలో గతంలో ఉన్న వారి స్థానంలో కొత్త దళారులు పుట్టుకొచ్చారు.ఒక్కో రేషన్ దుకాణంలో ప్రతి నెల లక్షల రుపాయలు ఆదాయం కనిపిస్తుండటంతో చోట మోట నాయకులు తమ ప్రాంతంలో రేషన్ దందా కోసం ముఖ్యమైన నేతల్ని ఆశ్రయిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ డెలివరీ యూనిట్లతో బియ్యం రవాణా చేస్తుండటంతో బ్లాక్ మార్కెటింగ్ యథేచ్ఛగా సాగుతోంది.

# రేపటి నుంచి వైకుంఠ ద్వారా దర్శనాలు

**10 రోజుల పాటు అవకాశం, భారీ ఏర్పాట్లు చేసిన టీటీడీ**

**తిరుమల, జనవరి 8, పెన్ పవర్:** జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు తెలిపారు. పది రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు పేర్కొన్నారుసామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడమే తమ అత్యంత ప్రాధాన్యత అని టీటీడీ ఈవో జె శ్యామలరావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అడిషనల్ ఈవోతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడారు.

వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై వివరించారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు.జనవరి 10 నుంచి 19 వరకు 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారం భక్తుల కోసం తెరిచి ఉంటుంది.జనవరి 10న కైంకర్యాల తర్వాత, ప్రోటోకాల్ దర్శనం ఉదయం 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. తరువాత 8 గంటలకు సర్వ దర్శనం ప్రారంభం అవుతుంది.వైకుంఠ ఏకాదశి రోజున(జనవరి 10) ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మలయప్ప స్వామి బంగారు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహించనున్నారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వాహన మండపంలో మలయప్ప స్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని 8 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్లు, తిరుమలలో ఏర్పాటు చేసిన ఒక కేంద్రంలో 4 కౌంటర్లలో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేయనున్నారు.జనవరి 10, 11, 12 తేదీల్లో భక్తులకు 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఈ కింద కేంద్రాలు ఏర్పాటు చేశారు.

1. ఇందిరా మైదాన్.
2. రామచంద్ర పుష్కరిణి.
3. శ్రీనివాసం కాంప్లెక్స్.
4. విష్ణు నివాసం కాంప్లెక్స్.
5. భూదేవి కాంప్లెక్స్.
6. రామానాయుడు ఉన్నత పాఠశాల, భైరాగిపట్టెడ.
7. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓఖీ పల్లి.
8. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుపతిలోని జీవకోన
9. తిరుమల వాసుల కోసం బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్

జనవరి 13-19 వరకు శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో మాత్రమే అదే రోజు దర్శనానికి రోజువారీ ప్రాతిపదికన టోకెన్లు జారీ చేస్తారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనం కోసం ఇప్పటికే 1.40 లక్షల ఎస్ఈడీ టిక్కెట్లు, 19,500 శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదలయ్యాయి.

పది రోజుల పాటు ఈ దర్శనాలు రద్దు

ప్రోటోకాల్ వీఐపీలు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనం, సీనియర్ సిటిజన్లు, శారీరక వికలాంగులు, శిశువులు ఉన్న తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐలు వంటి ఇతర ప్రత్యేక దర్శనాలు ఈ పది రోజులలో రద్దు చేశారు. తిరుమలలో పరిమిత సంఖ్యలో వసతి అందుబాటులో ఉన్నందున, దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే వారి టోకెన్లపై పేర్కొన్న తేదీ, సమయంలో క్యూ లోకి అనుమతిస్తారు. జనవరి 9న తిరుపతిలో ఎస్ఎస్డీ టోకెన్లు జారీ చేస్తారు.జనవరి 19 వరకు శ్రీవారి మెట్టు కౌంటర్లు మూసి ఉంటాయని టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు. ఈ పది రోజుల్లో సిఫారసు లేఖలు స్వీకరించరన్నారు. పది రోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్‌లైన్ బుకింగ్ రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సాధారణ భక్తులకు సీఆర్వోలో వసతి కేటాయిస్తారని తెలిపారు.

12 వేల వాహనాలకు పార్కింగ్

జనవరి 8 నుంచి 11 వరకు 4 రోజుల పాటు తిరుమలలో ఎంబీసీ, ఏఆర్పీ, టీబీసీ, కాటేజ్ డోనర్ స్కీమ్ కేటాయింపు కౌంటర్ల మూసివేయనున్నారు. తిరుమలలో

దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నారు. ఎంబీసీ, ఔటర్ రింగ్ రోడ్, ఖీఃఉఊ ఏరియా, పరకామణి భవన్ సమీపంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం టికెట్లపై ఎంట్రీ పాయింట్, దిగే పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలను ముద్రించారు.

వైకుంఠ ద్వార దర్శనాల భద్రతా ఏర్పాట్లపై తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. యాత్రికుల భద్రత కోసం తిరుపతిలో 1200 మంది, తిరుమలలో 1800 మంది పోలీసులతో కలిపి దాదాపు 3000 మంది పోలీసులను మోహరించినట్లు తెలిపారు. తిరుపతి, తిరుమలలోని అన్ని సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల వద్ద టీటీడీ సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి నిర్ణీత తేదీ, సమయాన్ని అనుసరించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలని అభ్యర్థించారు.

# కృష్ణా, గోదావరి నేతల మిస్సింగ్

**విజయవాడ, జనవరి 8, పెన్ పవర్:** అధికారం కోల్పోయాక ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వైసీపీని నడిపించే నాయకుడు లేడన్న చర్చ ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా నడుస్తోంది. ఆ జిల్లాల్లో వైసీపీ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలాగా తయారు అయిందట. వైసీపీ అధికారం చేజారిపోగానే.. బాలారిష్టాలు మొదలయ్యాయి. ఆ జిల్లాల్లో పార్టీని నడిపించే నాయకులు కరువవుతున్నారు.ఒక్కో నాయకుడిని ఏదో ఒక కేసు వెంటాడుతోంది. తెరమరుగైన కేసులను కూటమి ప్రభుత్వం తిరగతోడుతుండడంతో కొందరు వైసీపీ నేతలకు అరెస్టు భయం పట్టుకుంది. ఇందులో ప్రధానంగా మూడు కేసులు వైసీపీ నేతలను ఉక్కబోతకు గురిచేస్తున్నాయి. చంద్రబాబు ఇంటిపై దాడి, మంగళగిరి, గన్నవరం టీడీపీ కార్యాలయాల్లో విధ్వంసం కేసులో పలువురు నేతలు నిందితులుగా ఉన్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పలువురు నేతలు టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అజ్ఞాత జీవితమే గడుపుతున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమ నోటికి పని చెప్పిన మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇప్పుడు ఎక్కడున్నారో తెలియదు. మాజీ మంత్రి కొడాలిపై నమోదైన రెండు కేసుల్లో కోర్టు బెయిల్ మంజూరు చేసినా, ప్రభుత్వం ఇంకేదైనా కేసులో ఇరికించి లోపల వేస్తుందనే భయంతో కొడాలి నాని కనిపించకుండా తిరుగుతున్నారని లోకల్ టాక్.ఇక గన్నవరంలో టీడీపీ ఆఫీస్‌లపై దాడి కేసులో వల్లభనేని వంశీకి అరెస్ట్ తప్పేలా లేదు. చాలా కాలంగా ముందస్తు బెయిల్‌పై ఉన్న వంశీ.. ఇప్పుడు బెయిల్ రద్దు కావడంతో అరెస్ట్ ఖాయమనే గాసిప్ కృష్ణా జిల్లాలో బిగ్ సౌండ్ చేస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వంశీ ముఖ్య అనుచరులు రిమాండ్‌లో ఉన్నారు.

దీంతో వైసీపీ ఓటమి పాలైనప్పటి నుంచి వంశీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒకటి రెండు సందర్భాల్లో మినహా ఆయన బయట కనిపించింది లేదు. దీంతో గన్నవరంలో ఆరునెలలుగా వైసీపీ జెండా ఎక్కడా కనరావడం లేదు. దీంతో క్యాడర్ అయోమయస్థితిలో పడిపోయింది.ఎన్నికల్లో ఓటమి తర్వాత కృష్ణా జిల్లాలో కీలకమైన అధ్యక్ష బాధ్యతల్ని పేర్ని నానికి అప్పగించింది వైసీపీ అధిష్టానం. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికి, పేర్ని నాని రేషన్ బియ్యం స్కాంలో ఇరుకున్నారు. కేసుల ఎఫెక్ట్‌తో స్పీడ్ తగ్గించేసి కామ్ అయిపోయారు పేర్ని నాని.గన్నవారానికి వల్లభనేని వంశీని, గుడివాడకు కొడాలి నానిని , మచిలీపట్నానికి పేర్ని నానిని ఇన్చార్జులుగా కొనసాగిస్తున్నట్లు జగన్ ప్రకటించినా కేసుల భయంతో ముగ్గురూ క్యాడర్‌కి అందుబాటులో లేకుండా పోయారు. పెడన, పెనమలూరు నియోజకవర్గాల్లో తిరిగి కొత్త వారికి ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. వారు కూడా కనిపించడం లేదని వైసీపీ కార్యకర్తలు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గన్నవరం నియోజకవర్గాన్ని వీడిన వల్లభనేని వంశీ, గుడివాడకు దూరమైన కొడాలి నాని ఇప్పటివరకు ఎక్కడున్నారో తెలియదు. ఎప్పుడొస్తారో కూడా తెలియని పరిస్థితి నెలకొందిఇక గుంటూరు జిల్లా బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ హత్యకేసులో అరెస్టైన నందిగం సురేశ్.. తన పాత కేసుల వివరాలను దాచిపెట్టారన్న కారణంతో ట్రయల్ కోర్టు ఆయనకు బెయిల్ నిరాకరించింది.

దీంతో సుప్రీంకోర్టు కూడా తాము జోక్యం చేసుకోలేమని చెప్పింది.ఇలా చెప్పుకుంటూ పోతే గుంటూరు, కృష్ణా జిల్లాల నేతలు గడప దాటి అడుగు బయట పెట్టడం లేదట. పార్టీ పిలుపునిచ్చిన కార్య క్రమాలకు సైతం వారు దూరంగా ఉంటున్నారు. చివరకు పార్టీ ప్రతిష్టాత్మకంగా పిలుపునిచ్చిన రైతు సమస్యలతో పాటు విద్యుత్ చార్జీలకు పెంపుదలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనల్లోనూ వారు కనిపించలేదు.ఇలానే కంటిన్యూ అయితే భవిష్యత్తులో పార్టీ పరిస్థితి ఏంటి అని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారంట. రాజకీయాల్లో కేసులు, అరెస్టులు సర్వసాధారణం. కానీ క్యాడర్‌కు భరోసా కల్పించలేని స్థితిలో కీలక నేతలే ఇలా సైలెంట్‌గా ఉంటే భవిష్యత్తులో పార్టీ జండా మోసేదెవరు..? పార్టీ, కార్యక్రమాలకు వచ్చేది ఎవరు, పార్టీని నడిపించేది ఎవరని కార్యకర్తలు పెదవి విరుస్తున్నారని పార్టీ ఇన్నర్ టాక్. మరి చూడాలి ఈ సమస్యని వైసీపీ హైకమాండ్ ఎలా చక్కబెడుతుందో..

## పక్కదారి పడుతున్న కందిపప్పు



**నెల్లూరు, జనవరి 8, పెన్ పవర్:** పేదలకు అందాల్సిన కందిపప్పు పక్కదారి పడుతోంది. చాలా ప్రాంతాల్లో కందిపప్పు సరఫరా తక్కువ అవుతోంది. దీంతో డీలర్లు కొంతమందికే ఇచ్చి.. మిగతా పప్పును వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 40 శాతం వరకు లబ్ధిదారులకు కందిపప్పు అందడం లేదని తెలుస్తోంది.సంక్రాంతి పండగ వేళ పేదలు కందిపప్పు కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా కార్డుదారులకు ఇచ్చే సరఫరాలో కోత విధిస్తున్నారు. డిసెంబర్ నెలలో కూడా అరకొరగా పంపిణీ చేశారు. ఈ నెలలో అయినా అందరికీ ఇస్తారని అనుకున్నారు. కానీ పూర్తి స్థాయిలో కిందిపప్పు రాలేదు. కార్డుదారులకు ప్రతినెలా బియ్యంతో పాటు అరకిలో పంచదార, కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. కానీ.. రేషన్ షాపుల ద్వారా అవి సక్రమంగా అందడం లేదు.బియ్యం, పంచదార అందరికీ ఇస్తున్నా.. 50 నుంచి 60 శాతం మందికి మాత్రమే కంది పప్పు అందిస్తున్నారు. దీంతో 40 శాతానికిపై లబ్ధిదారులకు కందిపప్పు దక్కడం లేదు. రేషన్ దుకాణాలు ద్వారా రాయితీపోనూ రూ.67కే కందిపప్పు వస్తుంది. దీంతో పేదలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో.. కందిపప్పు ఇవ్వకపోతే ఎలా అని పేదలు ప్రశ్నిస్తున్నారు.రేషన్ షాపుల నిర్వాహకులు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు ఇవ్వాలి. కానీ చాల చోట్ల బియ్యం, చెక్కర మాత్రమే అందిస్తున్నారు. కొంత మందికి మాత్రమే కందిపప్పు అందించి.. ఇక పప్పు అయిపోయిందని చెబుతున్నారు. అలా నొక్కేసిన పప్పును బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయిపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని రేషన్ షాపుల ద్వారా అనేక రకాల అవసరమైన సరుకులు అందజేస్తున్నారు. తెల్ల బియ్యం, గోధుమలు, ప్రోటీన్లు అధికంగా ఉండే కందిపప్పు, పంచదార, వంట నూనెను కూడా అందిస్తున్నారు. అప్పుడప్పుడు అవసరాలను బట్టి ఉప్పు, మిరపకాయలను పంపిణీ చేస్తున్నారు.అయితే.. కొన్ని చోట్ల కందిపప్పు సక్రమంగా పంపిణీ చేయడం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని స్పష్టం చేస్తున్నారు. షాపుల్లో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## రెరా నిబంధనల్ని సరళతరం

**విజయవాడ, జనవరి 8, పెన్ పవర్:** ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందేలా రెరా నిబంధనల్ని సరళతరం చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. విజయవాడలో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి, రెరా ఛైర్మన్ కన్నబాబు,రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.క్రెడాయ్, నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు, డెవలపర్లు,ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు.భవనాలు,ప్లాట్లు కొనుగోలుచేసేవారు ప్రకటనలు చూసి మోసపోకుండా ఉండేలా చూడటమే రెరా లక్ష్యమని మంత్రి వివరించారు.కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్రంలో 2016లో రెరా చట్టం అమల్లోకి వచ్చిందని అప్పటి నుంచి కేంద్రం ఇచ్చిన నిబంధనలు రాష్ట్రంలో తూ,చ.తప్పకుండా అమలుచేసేలా ముందుకు వెళుతున్నామన్నారు.రెరాలో ఇప్పటివరకూ 167 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్నాయని కొన్ని దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని ఫిర్యాదులు రావడంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్టు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి 30 మంది క్లయింట్లు, బిల్డర్లు, డెవలపర్లు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు.ఆయా దరఖాస్తుల కు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసినట్టు వివరించారు.పెండింగ్ అప్లికేషన్లు అన్నీ ఈ నెలాఖరులోగా క్లియర్ చేస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించామని రెరా నిబంధనలు మరింత సరళతరం చేసేలా కమిటీ వేసి ముందుకెళ్తామన్నారు. రెరా అనుమతులు ఆఫ్ లైన్ లో కాకుండా ఆన్ లైన్ లో జరిగేలా త్వరలో మార్పులు చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో బిల్డర్లు,డెవలపర్లుతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారని రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమని...అందుకు అనుగుణంగా భవన,లేఅవుట్ల అనుమతులను సరళతరం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. భవన నిర్మాణాలకు సంబంధించి కొత్తగా రూపొందించిన నిబంధనలను వచ్చే గురువారం జారీ చేస్తామని మంత్రి చెప్పారు. బిల్డర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.తణుకు,తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలు జరగడంతో వాటితో పాటు కొన్నాళ్లపాటు అన్నిచోట్లా బాండ్ల జారీ నిలిపివేసినట్టు చెప్పారు. తాజాగా ఒకట్రెండు చోట్ల మినహా మిగిలిన అన్నిచోట్లా పెండింగ్ లో ఉన్న టీడీఆర్ బాండ్లను జారీ చేస్తున్నామన్నారు. గత మూడు రోజులుగా ప్రతి రోజూ అన్ని మున్సిపాల్టీల కమిషనర్ లతో టీడీఆర్ బాండ్ల జారీపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మంత్రి చెప్పారుతణుకులో టీడీఆర్ కుంభకోణంపై విచారణ పూర్తయిన తర్వాత సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వాటిలో 321 టీడీఆర్ బాండ్ల వెరిఫికేషన్ పూర్తయిందని, మరో 501 టీడీఆర్ ల వెరిఫికేషన్ జరగాల్సి ఉందన్నారు. విశాఖపట్నంలో 184, తిరుపతిలో 153, కర్నూలు లో 93, గుంటూరులో 120, కాకినాడలో 91, రాజమండ్రిలో 50,కడపలో 46,విజయవాడలో 30తో పాటు ఇతర కార్పొరేషన్ లలో మరికొన్ని పెండింగ్ లో ఉన్నాయన్నారు.మొత్తంగా 822 టీడీఆర్ లకు సంబంధించి ఈనెలాఖరుకల్లా జారీ ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు.రాష్ట్రంలో అనధికారిక లే అవుట్లు చాలా వరకూ ఉన్నాయని, ఎక్కడెక్కడ ఎన్నెన్ని అక్రమ లే అవుట్లు ఉన్నాయనే దానిపై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చిందన్నారు. అలాంటి అనుమతులు లేని లే అవుట్ల లో ప్లాట్లు కొనడం ద్వారా కొనుగోలుదారులు అనేక ఇబ్బందులు పడతారన్నారు.మరోవైపు భవన,లేఅవుట్ల క్రమబద్ధీకరణపై కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై అధ్యయనం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తాం.....

**పెద్దపల్లి ప్రతినిధి: పెన్ పవర్:** దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే విజయరమణ రావు, ×జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువ గల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగుల ను ఎంపిక చేసామని , ఎంపిక కాబడిన దివ్యాంగులకు నేడు 27 లక్షల విలువ చేసే వివిధ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగు తుందని అన్నారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను ఆర్.బి.ఎస్.కే బృందాలు పర్యటిస్తూ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించ డం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ.. పాకిస్థాన్ దిగ్గజ క్రికెటర్‌ను మెంటార్‌గా పట్టేసిన ఆఫ్ఘనిస్తాన్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఏడేళ్ల తర్వాత జరగనున్న ఈ మెగా టోర్నీకి ఆఫ్ఘనిస్తాన్ జాతీయ జట్టుకు మాజీ పాకిస్థాన్ దిగ్గజ క్రికెటర్ యూనిస్ ఖాన్‌ను బుధవారం( బుధవారం) మెంటార్‌గా నియమించింది. ఈ పాక్ మాజీ క్రికెటర్ ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసేవరకు ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించనున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించడం ఇదే తొలిసారి. టోర్నీ పాకిస్థాన్ లో జరుగుతుండడంతో యూనిస్ ఖాన్ సలహాలు ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డ్ సీఈఓ నసీబ్ ఖాన్ మాట్లాడుతూ.. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జాతీయ జట్టుకు తాత్కాలిక మెంటార్‌గా యూనిస్ ఖాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం పట్ల ఆఫ్ఘనిస్తాన్ సంతోషిస్తున్నట్లు తెలిపారు. కీలకమైన ఈ టోర్నీకి ముందు యూనిస్ ఖాన్ కు శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ లో పాకిస్థాన్ తరపున యూనిస్ ఖాన్ 118 టెస్టుల్లో 52కి పైగా సగటుతో 10,099 పరుగులు చేశాడు. 265 వన్డేల్లో 7,249 పరుగులు, 25 టీ20ల్లో 442 పరుగులు చేశాడు. 2009లో కరాచీలో శ్రీలంకపై ట్రిపుల్ సెంచరీతో పాటు ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ లో నంబర్ వన్ స్థానానికి చేరుకున్నాడు.ఛాంపియన్స్ ట్రోఫీ తొమ్మిదో ఎడిషన్ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు జరుగుతుంది. పాకిస్తాన్‌లోని లాహోర్, కరాచీ, రావల్పిండి ఎనిమిది జట్లు ఆడే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. భారత జట్టు పాల్గొనే మ్యాచ్‌లు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. భారత్, పాకిస్థాన్‌తో పాటు బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో, మార్చి 2న న్యూజిలాండ్‌తో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగానే జరిగే అవకాశం ఉంది. ఒకవేళ టీమిండియా నాకౌట్ దశకు అర్హత సాధిస్తే.. యూఏఈలోనే సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# బోర్డర్-గవాస్కర్ సిరీస్.. పిచ్‌లకు ఐసీసీ రేటింగ్





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఇటీవలే ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 5 టెస్ట్ మ్యాచ్ లు ఐదు వేదికల్లో జరిగాయి. ఐదు వేదికల పిచ్ లు ఐసీసీ రేటింగ్ ఇచ్చింది. తొలి నాలుగు టెస్టులు జరిగిన పిచ్ లకు వెరీ గుడ్ అని రేటింగ్ ఇచ్చింది. సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టు పిచ్ కు మాత్రం సంతృప్తి కరం అని రేటింగ్ ఇచ్చింది. అన్ని టెస్టులు జరిగిన పిచ్ లకు ఐసీసీ మంచి రేటింగ్ ఇవ్వడం విశేషం. పెర్త్ లో తొలి టెస్ట్.. అడిలైడ్ లో రెండో.. బ్రిస్బేన్ లో మూడో టెస్ట్.. మెల్ బోర్న్ లో నాలుగో టెస్ట్.. సిడ్నీలో ఐదో టెస్ట్ జరిగాయి. 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ను ఆస్ట్రేలియా జట్టు 3-1 తేడాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని గెలుచుకుంది. తొలి టెస్ట్ భారత్ గెలవగా.. ఆ తర్వాత నాలుగు టెస్టుల్లో ఆస్ట్రేలియా మూడు టెస్టుల్లో జయభేరి మోగించింది. బ్రిస్బేన్ లో జరిగిన మూడో టెస్ట్ డ్రా గా ముగిసింది. ఈ విజయంతో ఇంగ్లాండ్ లో జరగబోయే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ కు ఆసీస్ అధికారికంగా అర్హత సాధించింది. సౌతాఫ్రికాతో డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడనుంది. మరోవైపు ఈ ఓటమితో భారత్ అధికారికంగా టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ నుంచి నిష్క్రమించింది.పదేళ్ల తర్వాత ఆస్ట్రేలియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలవడం విశేషం. చివరిసారిగా 2014-15 లో ఆస్ట్రేలియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలుచుకుంది. ఈ సిరీస్ కు ముందు భారత్ వరుసగా నాలుగు సార్లు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలుచుకుంది. సిరీస్ మొత్తం బౌలింగ్ లో అద్భుతంగా రాణించిన టీమిండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. 2026 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా భారత్ కు రానుంది.

# దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా రికార్డు... 74 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి



**బవుమా సారథ్యం వహించిన తొలి 9 టెస్టుల్లో ఎనిమిదింట దక్షిణాఫ్రికా గెలుపు**

**ఈ ఘనత సాధించిన రెండవ కెప్టెన్‌గా రికార్డు**

**దిగ్గజ క్రికెటర్ల సరసన నిలిచిన బవుమా**

**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణాఫ్రికా జట్టు టెస్ట్ ఫార్మాట్ కెప్టెన్ తెంబా బవుమా ఈమధ్య అదరగొడుతున్నాడు. పరుగుల వరద పారిస్తున్నాడు. వ్యక్తిగత ప్రదర్శనతో పాటు సారథిగానూ అద్భుతాలు సృష్టిస్తున్నాడు. సఫారీలు ఇటీవల పాకిస్థాన్‌పై 2-0 తేడాతో టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో బవుమా దిగ్గజ ఆటగాళ్ల సరసన చేరాడు. బవుమా కెప్టెన్‌గా వ్యవహరించిన తొలి 9 మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా ఏకంగా ఎనిమిది విజయాలు సాధించింది. దీంతో, గత 74 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో బవుమా పేరిట ఒక రికార్డు నమోదయింది. కెప్టెన్‌గా తొలి 9 టెస్టుల్లో అత్యధిక విజయాలు సాధించిన రెండవ ఆటగాడిగా బవుమా నిలిచాడు. తద్వారా... ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్లు వార్విక్ ఆర్మ్‌స్ట్రాంగ్, లిండ్సే హస్సెట్‌ల సరసన చేరాడు.కాగా, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ పెర్సీ చాప్‌మన్ తొలి 9 టెస్ట్ మ్యాచ్‌లు అన్నింటిలోనూ తన జట్టుని గెలిపించి చరిత్ర సృష్టించి అగ్రస్థానంలో నిలిచాడు. 1921లో చాప్‌మన్ ఈ రికార్డు సాధించాడు. ఇదిలావుంచితే, పాకిస్థాన్‌పై టెస్ట్ సిరీస్ గెలుపుతో దక్షిణాఫ్రికా జట్టు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. జూన్ నెలలో ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో తలపడనుంది.

## సిద్ధి యొక్క డింపుల్స్ మరియు లెహంగా పర్ఫెక్ట్ పెయిర్ మేక్



# దేవర 2.. ఎన్టీఆర్ ఏం చేస్తాడు..?



ఎన్టీఆర్

ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే రాసుకుని ఎన్టీఆర్ ఎనర్జీని పర్ఫెక్ట్ గా వాడుకుంటే దేవర 2 హైలెట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. అంతేకాదు దేవర 1 లో మిస్సైన కొన్ని అంశాలను కూడా పార్ట్ 2 లో జాగ్రత్త పడే ఛాన్స్ ఉంటుంది. దేవరలో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటించింది. ఆమె పాత్ర కేవలం గ్లామర్ కోసమే అన్నట్టు ఉంది. రిలీజ్ ముందు జాన్వి కపూర్ రెండు పేజీల డైలాగ్ అంటూ ఊరించి సినిమాలో అది మిస్సయ్యే సరికి ఫ్యాన్స్ హర్ట్ అయ్యారు.సో దేవర 2 లో ఎన్టీఆర్ తో పాటు జాన్వి కపూర్ పాత్ర మీద ఎక్కువ ఫోకస్ చేయాలి. దేవర 1కి అనిరుద్ మ్యూజిక్ బాగా వర్క్ అవుట్ అయ్యింది. సినిమా ఈ రేంజ్ సక్సెస్ కు కారణం తెర మీద తారక్ తెర వెనక అనిరుద్ మ్యూజిక్ అన్నట్టు చేశాడు. సో దేవర 2 మీద అతను కూడా హార్డ్ వర్క్ చేయాల్సి ఉంటుంది. ఐతే ప్రస్తుతం ఎన్టీఆర్ వార్ 2 చేస్తున్నాడు. నెక్స్ట్ ప్రశాంత్ నీల్ తో సినిమా సెట్స్ మీదకు వెళు_ంది. ఆ రెండిటితో పాటు దేవర 2 కూడా చేయాల్సి ఉంటుంది. దేవర 2 కొంత భాగం రష్ ఉంది. సో సినిమా పార్ట్ 1 కి పట్టిన టైం పట్టకపోవచ్చు కానీ ఎన్టీఆర్ ఆ సినిమాకు డేట్స్ ఇవ్వాల్సి ఉంది. అది ఎప్పుడు జరుగుతుందో చూడాలి.

కొరటాల శివ కాంబోలో వచ్చిన దేవర పార్ట్ 1 ఫస్ట్ షో టాక్ బాగా లేకపోయినా తారక్ స్టామినాతో ఎలాగోలా సినిమాను లాక్కొచ్చేశాడు. ప్రాఫిట్స్ అండ్ లాస్ విషయాలను పక్కన పెడితే ఎన్టీఆర్ దేవర ఫ్యాన్స్ కి మంచి జోష్ ఇచ్చింది. %===% లో ఎన్టీఆర్ నటించినా కూడా సోలోగా వచ్చి చాలా రోజులు అవుతున్న కారణంగా ఫ్యాన్స్ ఎన్టీఆర్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. ఐతే దేవర అనుకున్నంత రేంజ్ కాకపోయినా ఆడియన్స్ ని అలరించింది. ఐతే ఈ సినిమా పార్ట్ 2 కూడా ఉందని తెలిసిందే.

సినిమా సూపర్ హిట్ అయితే పార్ట్ 2 ఎప్పుడా అన్న ఎగ్జైట్ మెంట్ ఉండేది కానీ దేవర 1 ఫైనల్ గా యావరేజ్ సినిమాగా నిలవడంతో పార్ట్ 2 మీద అంత గురి లేదు. ఫ్యాన్స్ కూడా పార్ట్ 2 గురించి అడగట్లేదు. అసలు దేవర 2 కథ ఏముంటుంది. ఎలాగు పార్ట్ 1 లోనే దేవర మృతిచెందాడని చూపించాడు.. కానీ అతన్ని చంపింది ఎవరు అన్నది పార్ట్ 2 లో చూపించాల్సి ఉంటుంది. మరోపక్క అజయ్ వెతుక్కుంటూ వచ్చిన పాత్ర ఏమైంది ఆ కథ కూడా పార్ట్ 2 లోనే ఉంటుంది. చెప్పడానికి చిన్న కథ ఉన్నా దానికి




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com